7-01Pg1fTA:Layout 1 07/01/24 12:27 AM Page 1


మాగజైన్ నవ సారంగ్రాణి పై బెలూన్స్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అనంతపురం fb.com/vaartha

PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

7-1-2024 ఆదివారం సంపుటి : 29 సంచిక : 338, పేజీలు : 08+4 వెల : 8.00


జమిలి ఎన్నికలపై సూచనలివ్వండి
కోవింద్ కమిటీ ఆహ్వానం

రాహుల్‌గాంధీ యాత్ర లోగో, స్లోగన్ ఆవిష్కరణ




# డివిడెండ్ల నుంచే కేంద్ర ఖజానాకు భారీ రాబడి

**న్యూఢిల్లీ, జనవరి 6:** కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యక్ష, పరోక్ష పన్నులు, సెస్‌లతో పాటు ఇతర మార్గాల్లో నిధులు సమకూరుతుంటాయి. అయితే ప్రభుత్వ సంస్థల్లో కేంద్రానిదే మేజర్ వాటా. ఆ కంపెనీలు ఆర్థిక సంవత్సరంలో లాభాల్లో ఉంటే అవి ఇన్వెస్టర్లకు డివిడెండ్ల రూపంలో నగదు బదిలీ చేస్తాయి. దాంతో కేంద్రానిదే అధిక వాటా ఉంటుంది కాబట్టి భారీగా నిధులు సమకూరుతాయి. ఈయేడాది ప్రభుత్వ రంగ సంస్థలు కేంద్రానికి భారీ డివిడెండ్లను చెల్లిస్తాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. బడ్జెట్‌లో నిర్దేశించిన అంచనాల్నిమించి చెల్లింపు ఉంటుందని పేర్కొన్నాయి. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో పిఎస్‌యూల నుంచి రూ.55,000 కోట్ల నుంచి రూ.60,000 కోట్ల వరకు డివిడెండ్లు వస్తాయని ఆ వర్గాలు వివరించాయి. కేంద్ర ప్రభుత్వ రంగసంస్థలద్వారా రూ.43,000కోట్ల డివిడెండ్‌మొత్తాన్ని బడ్జెట్లోలక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ లక్ష్యానికిమించి ఈ యేడాది అదనంగా రూ.12,000, 17,000 కోట్లు వస్తాయని అంచనా. పిఎస్‌యూల డిజిన్వెస్ట్‌మెంట్ ద్వారా ప్రభుత్వానికి దీర్ఘకాలికంగా కొంత నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. అయితే ఆ లోటును డివిడెండ్లు పూడుస్తాయని భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కొన్ని ప్రభుత్వ సంస్థలు లాభాల బాటపడుతూ కేంద్రానికి భారీగా నిధులు సమీకరిస్తున్నాయి. అయితే ఇంకొన్ని కంపెనీల్లో ప్రభుత్వం వాటా విక్రయించడం ద్వారా రానున్న రోజుల్లో కేంద్రానికివచ్చే మొత్తంలో కోతపడనుందని నిపుణులుచెబుతున్నారు. డిజిన్వెస్ట్‌మెంట్‌పేరుతో వాటాలు అమ్మి రూ.51,000 కోట్లు సమీకరించాలని బడ్జెట్లో నిర్దేశించుకోగా, ప్రస్తుత అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితుల వల్ల రూ.30,000 కోట్లు కూడా రావడం కష్టమని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.




ఆదిత్య ఎల్1 ప్రయాణంలోని కీలక ఘట్టం

## లాగ్రాంజ్ పాయింట్‌కు 'ఆదిత్య ఎల్1'

### శ్రీహరికోట నుంచి 127 రోజుల సుదీర్ఘ ప్రయాణం

### 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణించి ఎల్1 పాయింట్‌కు..

### ఇది ఇస్రో శాస్త్రవేత్తల పనితీరుకు గీటురాయి : ప్రధాని మోడీ

**శ్రీహరికోట (తడ), జనవరి 6 ప్రభాతవార్త:** ఆదిత్య ఎల్1 సూర్య పరిశోధనల కోసం ఇక ముందు తన ప్రతిభ చూపించనుంది. శనివారం సాయంత్రం లాగ్రాంజ్-1 పాయింట్‌కు ఆదిత్య ఎల్1 ఉపగ్రహం చేరుకుంది. ఇస్రోచరిత్రలో ఇది మరొక మైలు రాయిగా జాతి మొత్తం శాస్త్రవేత్తలకు అభినందనలు చెబుతున్నారు. ఏకంగా 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణించిన ఆదిత్య ఎల్1 127 రోజులు ప్రయాణించి శాస్త్రవేత్తలు నిర్దేశించిన ప్రదేశానికి చేరుకుంది. ఇక ఇది పరిశోధనలు చేయడమే మిగిలింది. సూర్య పరిశోధనల కోసం అంతరిక్ష శాస్త్రవేత్తలు రూపొందించిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని సెప్టెంబర్ 2న మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి పిఎస్‌ఎల్‌వి సి57 రాకెట్ ద్వారా ప్రయోగించారు. ఆ రోజున భూమికి దగ్గర దూరం 235 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 19 వేల 530కిలోమీటర్ల దూరంలోని దీర్ఘ వృత్తాకారకక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపె

≫2

# వ్యవసాయానికి జవసత్వాలు

## రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెంపు: సిఎం జగన్



**విజయవాడ, జనవరి6 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులను గణనీయం పెంచి ఆ వ్యవస్థను ఆర్థికంగా పరిపుష్టం చేసే దిశలో కార్యచరణ చేపట్టినట్లు సిఎం జగన్మోహన రెడ్డి స్పష్టంచేసారు. వ్యవసాయరంగ దిగుబడులు, ఆయా తరుణాల్లో వ్యవసాయ ఉత్పత్తులు, గిట్టుబాటు ధరల కల్పన తదితరంశాలపై సిఎం జగన్ అగ్రికల్చరల్, మార్కెటింగ్ ఉన్నత స్థాయి అధికార యంత్రాంగానికి కీలక సూచనలు చేసారు. వ్యవసాయరంగాని సంబంధించి తాజా పరిస్థితులపై వారి నుంచి సమాచారం తెలుసుకున్నారు. ప్రతి క్షణం వ్యవసాయరంగంపై దృష్టిపెట్టి అధికార యంత్రాంగం తగిన అవశ్యకతలను గుర్తించాలన్నారు. రాష్ట్రంలో విస్తృతంగా చిరుధాన్యాల సాగుకు ప్రోత్సహం, మార్కెటింగ్ వ్యవస్థను కల్పిస్తామని సిఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. మాగాణి, వాణిజ్య పంటలకు తోడుగా ఈ పంటలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలో వ్యవసాయరంగంలో ప్రత్యామ్నయ పంటల సాగుకు అత్యంత ప్రాధ్యానతను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంకల్పిస్తోంది. వరి, వాణిజ్య పంటల సాగుతో పాటుగా చిరుధాన్యాల ఉత్పత్తికి ఊతంగా నిలస్తోంది. ప్రత్యేక చిరు ధాన్యాల(మిల్లెట్స్)బోర్డు ద్వారా కొనుగోళ్లను వేగవంతం చేస్తోంది. రైతుల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు.

రైతులకు పంట పెట్టుబడి సాయంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, మార్కెటింగ్ సదుపాయాలను కల్పిస్తోందన్నారు. సన్న,చిన్నకారు రైతులకు,కౌలుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో సీడ్ కమ్ మిలెట్ ప్రోసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో సేంద్రీయ సాగుపద్దతుల్లో ఎక్కువ ఉత్పత్తులను సాధించేదిశగా రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గాల వారిగా తొలివిడతలో 3250 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు, మలి విడుతలో అదే సంఖ్యలో ఏర్పాటు

≫2

## రాష్ట్రానికి ఎన్ఎస్‌పి నీరు విడుదల

### తాగునీటి అవసరాలకు 5 టిఎంసిలు

### కృష్ణా బోర్డు నిర్ణయంతో సాగర్ కుడికాలువకు జలకళ

**హైదరాబాద్,జనవరి6,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ తాగునీటి అవసరాలకోసం ఎన్ఎస్‌పి నుంచి ఐదు టిఎంసిల నీటిని విడుదల చేసేందుకు కృష్ణానది యాజమాన్య బోర్డు నిర్ణయించింది. కృష్ణానది యాజమాన్య బోర్డు గత అక్టోబర్‌లో 45 టిఎంసి నీటిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించినది. తెలంగాణకు 35 టిఎంసిల నీటిని కేటాయించారు. త్రిసభ్య కమిటీ సమావేశంలో

≫2

## అంగన్‌వాడీలపై 'ఎస్మా'!

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీలపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. వారిపై ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.కనీసవేతనం రూ.26 వేలుకు పెంచడం తదితర అంశాలపై అంగన్‌వాడీ కార్యకర్తలు 29 రోజులుగా ఆందోళన చేస్తున్నారు.వారితో ప్రభుత్వం నాలుగు పర్యాయాలు చర్చలు జరిపింది. ఇవి విఫలం కావడంతో అంగన్‌వాడీలు సమ్మెను కొనసాగిస్తున్నారు. వారు ఈ నెల 5 లోపుగా సమ్మెను విరమించకుంటే,వారిపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ఇటీవల నోటీసులు జారీ చేసింది. పలు ప్రాంతాల్లో అంగన్‌వాడీ ఆందోళన శిబిరాలను తొలిగించింది. ఈ నేపథ్యంలో శనివారం అంగన్‌వాడీలపై ఎస్మా

≫2





E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP

AUTHORISED DEALERS: RAYALSEEMA: SRI DURGA: (ANANTHAPUR) CALL: 9573488873. MSA: (KURNOOL) CALL: 9100907770. BHARGAVI: (TIRUPATI) CALL: 9248709123. VISHNU: (TIRUPATI) CALL: 8008080852. E-OUTLET: BHARGAVI: (CHITTOOR) CALL: 9248709123, (MADANAPALLY) CALL: 9248709123. MSA: (CUDDAPAH) CALL: 9848876006, (NANDYAL) CALL: 6309949735. SRI DURGA: (HINDUPUR) CALL: 9573688815.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only **Ex – Showroom Price Delhi.



## అంగన్‌వాడీలపై ఎస్మా అరాచక పాలనకు పరాకాష్ట

### తక్షణమే జిఓ 2ను ఉపసంహరించుకోవాలి: అచ్చెన్నాయుడు

**అమరావతి, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగం జగన్‌రెడ్డి నిరంకుశ పాలనకు, పెత్తందారీపోకడలకు నిదర్శనమని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఎస్మా ప్రయోగిస్తూ సమ్మె నిషేధించటానికి రాష్ట్రమేమైనా జగన్‌రెడ్డి జాగీరా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందన్నారు. అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నదే జీతాల పెంపుపై అయినపుడు సమ్మె చేసిన కాలానికి వేతనాలు తగ్గించడమేంటి అని ప్రశ్నించారు. ఉన్న వ్యవస్థను భరించలేనపుడు విప్లవం పుడుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతోన్నది అదే అన్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఆపలేరని, జీవోలతో అంగన్‌వాడీల న్యాయ పోరాటాన్ని అడ్డుకోలేరని అన్నారు. తక్షణమే జీవో నెంబర్2ను ఉపసంహరించుకోవాలన్నారు. అంగన్‌వాడీల పోరాటానికి టిడిపి సంపూర్ణ మద్దతు తెలుపుతోందని, అంతిమ విజయం అంగన్‌వాడీలదే అని అన్నారు. ఒక్కో అంగన్‌వాడీ కార్యకర్తల అపంకాళిగా మారి జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని భస్మం చేయటం ఖాయమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



## అంతిమ విజయం అంగన్‌వాడీలదే: లోకేష్

**అమరావతి, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** అమ్మనే గెంటేసినవ్యక్తికి అంగన్‌వాడీల విలువ ఏం తెలుస్తుంది? అంటూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోమని శాంతియుత నిరసనలు తెలపటం కూడ నేరమేనా? అని ప్రశ్నించారు. అంగన్‌వాడీ ఉద్యమంపై సైకో ప్రభుత్వం ఉక్కుపాదం మోపటం దారుణమని, అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగం, సమ్మెకాలానికి వేతనంలో కోతపెట్టం, జగన్ నియంత పోకడలకు పరాకాష్ట అని పేర్కొన్నారు. అంగన్‌వాడీల సమ్మెను నిషేధిస్తూ వైకాపా ప్రభుత్వం తెచ్చిన జిఒ నెంబ 2 తక్షణమే ఉపసంహరించుకోవాలని, అంగన్‌వాడీల ఉద్యమానికి తెలుగుదేశంపార్టీ పూర్తిమద్దతు ఇస్తుందని తెలిపారు జగన్ అహంకారానికి, అంగన్‌వాడీల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న ఉద్యమంలో అంతిమ విజయం అంగన్‌వాడీలదే..అంటూ లోకేష్ ప్రకటన చేశారు.

## సిఎం ప్రచార పిచ్చి పీక్ స్టేజ్‌కి: లోకేష్

**అమరావతి, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌రెడ్డి ప్రచార పిచ్చి పీక్ స్టేజ్‌కి చేరిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కాటవరం మరుగుదొడ్ల వద్ద కూడా జగనన్న ఆరోగ్య సురక్ష మూత్రశాల అని ఫ్లెక్సీ పెట్టారట అని వ్యాఖ్యానించారు. చెప్పుకోవటానికి 4.9 ఏళ్లలో చేసిందేమీ లేకపోవటంతో చివరకు పాయిఖానాల వద్ద కూడ ఇలా బోర్డు ఏర్పాటుచేసే దుస్థితికి చేరుకున్నారన్నారు. అసమర్ధ సిఎం పాలనలో ఉద్యోగాల్లేక రోజు రోజుకో నిరుద్యోగి ఆత్మహత్యకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. చదువుకున్న నిరుద్యోగులు దేశం మొత్తం మీద రాష్ట్రంలోనే అత్యధికంగా ఉన్నారని నివేదికలు చెబుతున్నాయని, అవేమీ పట్టించుకోకుండా చివరకు ఇలా ఫ్లెక్సీలు కట్టుకుంటూ కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంతకంటే దిగజారడు అనుకున్న ప్రతిసారి మరో మెట్టు కిందకు దిగుతున్న ఇటువంటి పాలకుడిని ఏమనాలో చెప్పండంటూ లోకేష్ ప్రకటన చేశారు.

## శనీశ్వరునికి విశేషాభిషేకాలు

### వారాంతపు రద్దీ



**శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో భక్తుల రద్దీ పెరుగుతోంది. నాలుగైదు రోజులుగా భక్తుల్లేక వెల వెలాడిన ఆలయానికి శనివారం విపరీతమైన రద్దీ ఏర్పడింది. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.శనివారం ఉదయం నుంచి కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులు క్యూకట్టారు.ఉదయం నుంచి భక్తుల రద్దీ తో పాటు రాహుకాల సమయంలో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు.కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు, వెండి ఉరువులు తయారు చేయించారు. శనివారం ఇక్కడ రాహుకాల సమయంలో అభిషేకాలు జరిపించుకోవటానికి హాజరవుతున్నారు.

# ఇక కాషన్ డిపాజిట్ సులభతరం!

### యుపిఐ విధానంలో డిపాజిట్‌కు గది ఖాళీచేసిన వెంటనే రీఫండ్, క్రెడిట్,డెబిట్ కార్డుతో చెల్లిస్తే 72గంటల్లో రీఫండ్

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులు వసతి పొందడానికి గదుల కు చెల్లించే కాషన్‌డిపాజిట్ నగదును తిరిగి భక్తులు పొందే విధానం తిరుమల తిరుపతి దేవస్థానం మరింత సులభతరం చేసింది. గతంలో గదుల కేటాయింపుకు అద్దె మాత్రమే వసూలుచేసిన టిటిడి వసతి కల్పన విభాగం ఆ తరువాత దాదాపు మూడేళ్ళుగా తిరుమలలో గదుల కేటాయింపు విచారణ కార్యాలయాల వద్ద భక్తులు తాము పొందిన గదికి అద్దెతోబాటు కాషన్‌డిపాజిట్ చెల్లించడాన్ని తిరిగి పునరుద్దరించారు. అప్పట్లో నగదును స్వీకరించి గది ఖాళీచేసిన వెంటనే డిపాజిట్ మొత్తాన్ని భక్తులకు తిరిగి ఇచ్చేవారు. అయితే ఇందులో కొంత సమస్యలు ఎదురవడంతో టిటిడి అధికారులు డిజిటల్ విధానంలో చెల్లింపులు లావాదేవీలు జరిపేలా చర్యలు తీసుకున్నారు. భక్తులు తిరుమలకు వస్తే సిఆర్‌ఓ, ఎంబిసి, పద్మావతి విచారణ కార్యాలయాల వద్ద కౌంటర్లలో గది అద్దెతోబాటు కాషన్‌డిపాజిట్‌ను క్రెడిట్,డెబిట్ కార్డులు ద్వారా చెల్లించాల్సి ఉంది. ఈ విధానం అమలుచేసిన తొలిరోజుల్లో భక్తులు గది ఖాళీ చేసిన తరువాత టిటిడితో అనుబంధమైన ఫెడరల్‌బ్యాంకు ద్వారా భక్తుల అకౌంట్ ఉన్న బ్యాంకుఖాతాకు జమ అవుతుంది. ఈ విధానంలో సాంకేతిక కారణాలతో చాలారోజులు సమయం పడుతుండటం,భక్తుల నుంచి ఫిర్యాదులు ఎక్కువయ్యాయి. కాషన్ డిపాజిట్ రీఫండ్ కోసం కొంతమంది భక్తులకు 20రోజులుపైగానే సమయం పట్టేది. ఈ విధానం వల్ల భక్తులు అసహనానికి గురవుతున్నారు. గదిని ఖాళీ చేసిన తరువాత కాషన్‌డిపాజిట్ తిరిగి చెల్లించడాన్ని సులభతరం చేసే దిశగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒలు



పి.హరీంద్రనాథ్, భాస్కర్‌తో కలిసి ఐటి విభాగంతో సమీక్షించారు.

**యుపిఐ విధానంలో చెల్లింపులకు అనుమతి:** గదుల కాషన్‌డిపాజిట్ ఆలస్యమవుతోందనే ఫిర్యాదులు భక్తుల నుంచి వెల్లువెత్తడంతో టిటిడి అధికారులు నూతన విధానం అమలుచేశారు. భక్తులు తమతమ అకౌంట్లలో ఉన్న నగదును యుపిఐ విధానంలో ఫోన్‌పే, గూగుల్‌పే, పేటిఎం ద్వారా టిటిడి అకౌంట్‌కు స్కాన్‌చేసి గదుల కేటాయింపు కౌంటర్ల వద్ద ఈ విధానంలో నగదు చెల్లించేలా మార్గం సుగమం చేశారు. నూతన విధానంలో యుపిఐ ద్వారా భక్తులు తమ చరవాణుల నుంచి చెల్లింపులు చేసిన భక్తులు గదిని పొంది తిరిగి ఖాళీ చేసిన వెంటనే కాషన్‌డిపాజిట్ మొత్తం రీఫండ్ చేయడం జరుగుతోంది. ఈ విధానాన్ని దాదాపు 40శాతమంది వరకు భక్తులు వినియోగించుకుంటున్నారు. మిగిలిన భక్తులు డిజిటల్ విధానం క్రెడిట్‌కార్డు,డెబిట్‌కార్డుల ద్వారానే గదులకు చెల్లింపులు చేస్తున్నారు. తిరుమలలో మొత్తం 7వేల పైచిలుకు గదులు ఉన్నాయి. ఇందులో ప్రముఖులు బసచేసే పద్మావతి విచారణ కార్యాలయం ప్రాంతంలోనే దాదాపు 700పైగా గదులు, ముఖ్యులతోబాటు సామాన్యభక్తులు బసచేసే కాటేజీ,విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్‌ఓ, టిబి కౌంటర్ల పరిధిలో 6వేల వరకు గదులు ఉన్నాయి. ఈ గదులన్నీ రోజువారీగా భక్తులకు కేటాయిస్తున్నారు. 50,1 00, 500 రూపాయల లోపు అద్దె ఉన్న గదులకు 500 రూపాయలు కాషన్‌డిపాజిట్ వసూలుచేస్తున్నారు. వెయ్యిరూపాయలు పైగా అద్దె ఉన్న మిగిలిన అన్ని గదులకు అంతే మొత్తంలో కాషన్‌డిపాజిట్ చెల్లించాల్సి ఉంది. యుపిఐ విధానంలో చెల్లింపులకు గది ఖాళీఅయిన వెంటనే డిపాజిట్ రీఫండ్ జరుగుతుండగా క్రెడిట్,డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులకు కాషన్‌డిపాజిట్ 72గంటల్లోనే రీఫండ్ జరుగుతుంది. సాంకేతిక కారణాలు, బ్యాంకుల సెలవుల సమయంలో వారంరోజులు లోపు రీఫండ్ అవుతుందని టిటిడి అధికారుల వెల్లడి.

## సంక్షేమపథకాలను వివరించేందుకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యం

### కేంద్ర సహాయమంత్రి భారతీ ప్రవీణ్ పవార్

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** పేద ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించే విషయంలో ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాత్ర గురుతరమైందని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి భారతీ



ఎన్టీఆర్ జిల్లాలో వికసిత భారత్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి భారతీ పవార్

ప్రవీణ్ పవర్ అన్నారు. కేంద్రం అమలులోకి తీసుకుని వచ్చిన ఈ పథకంలో రాష్ట్రాలకు భాగస్వామ్యం కల్పించిందన్నారు. విద్యా,వైద్య, ఉపాధి, మహిళా ప్రయోజన పథకాల్లో ప్రధాని నరేం ద్రమోడీ పలు సంస్కరణలను తీసుకుని వచ్చార న్నారు. కేంద్రసంక్షేమ పథకాలను అందరికి వివరిం చాలన్నదే వికాసిక్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యం అన్నారు.ఇందులో ప్రజలే ప్రచారకర్తలని, అర్హత ఉన్న ఏ ఒక్కరు పథకం లబ్ధి పొందకుండా మిగిలిపోకొడదనే గొప్ప లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తున్నారన్నారు. వికాసిక్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భారతీ ప్రవీణ్ పవర్, పార్లమెంటు సభ్యులు కేసినేని శ్రీనివాస్, శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు లు పాల్గొన్నారు. పొగరాని వంట ఇళ్ళు ఉండాలనే లక్ష్యంతో పేద గృహిణిలకు ప్రధాని నరేంద్రమోడీ ఉజ్వలను అందిస్తున్నారు.,గ్రామీణ స్థాయిలో అనేక పథకాలు అమలులోకి తెచ్చారన్నారు.ప్రతి ప్రాంతం అభివృద్ధి మోడీ ప్రభుత్వ లక్ష్యమన్నారు,ఇందులో అందరి భాగస్వామ్యం ఆయన కోరుతున్నారన్నారు. అభివృద్ధి విషయంలో ఆయన ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపరన్నారు.దేశానికి మళ్ళీ,మళ్ళీ ప్రధానిగానే మోడీనే ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

## 2023 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మరోసారి సత్తాచాటిన ఎపి

### స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు

**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 జాతీయ స్థాయి పురస్కారాలలో పలు అవార్డుల కైవసం చేసుకోవటం ద్వారా ఆంధ్రప్రదేశ్ మరోసారి సత్తాచాటిందని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ ఎండి గంధం చంద్రుడు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా నిర్వహించే అతి పెద్ద పారిశుద్ధ్య సర్వేలో దేశంలోనే అత్యుత్తమ నగరాలుగా గ్రేటర్ విశాఖ, విజయవాడ, తిరుపతి, గుంటూరు నగర పాలకసంస్థలు 2023 సంవత్సరానికి జాతీయ స్థాయిలో అవారులు దక్కించుకున్నాయన్నారు. పులివెందుల పురపాలక సంఘం రాష్ట్ర స్థాయిలో అవార్డు కైవసం చేసుకుందన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ 2021, 2022, 2023 సంవత్సరాలలో వరుసగా ఇండియా క్లీనెస్ట్ సిటీ, క్లీన్ స్టేట్ క్యాపిటల్, జాతీయ అవార్డు అవార్డులను పొందిందన్నారు. విశాఖ నగరం 2021 నుండి 2023 వరకు వరుసగా బెస్ట్ సిటీ ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్, క్లీన్ బిగ్ సిటీ, జాతీయ అవార్డు సాధించిందన్నారు. తిరుపతి నగరం బెస్ట్ స్మాల్ సిటీ ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ (2021), సఫాయి మిత్ర సురక్షిత్ ప్రెసిడెంట్ అవార్డు(2022), జాతీయ అవార్డు (2023) దక్కించు కుందన్నారు. పుంగనూరు పురపాలక సంఘం 2021, 2022 సంవత్సరాలలో బెస్ట్ సిటీ ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ అవార్డులను, పులివెందుల 2022 సంవత్సరంలో ఇన్నోవేషన్, బెస్ట్ ప్రాక్టీస్ అవార్డును, 2023లో స్టేట్ అవార్డులను దక్కించుకున్నాయన్నారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించి మంచి ఫలితా దిశగా పునరంకితం అవుతామని తెలిపారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి మార్గనిర్ధేకత్వ విప్లవా త్మక నిర్ణయాల వల్లే అవార్డులు గత మూడేళ్ల లో మంచి ఫలితాలు



సాధిం చగలిగా మన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌కు జాతీయ స్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడమే ఇందుకు నిదర్శనమని గంధం చంద్రుడు స్పష్టం చేసారు. పారిశధ్య నిర్వహణలో పట్టణాభివృద్ధి శాఖ అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్నదని ముఖ్య మంత్రి సూతం ప్రశంసించారని, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అందిస్తున్న సహకా రం వల్లే ఇది సాధ్యమైందన్నారు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి నిరంతర పర్యవేక్షణ, సమీక్షలు, మార్గదర్శకత్వం అవార్డుల సాధనకు ఎంతో ఉపకరించా యన్నారు. మెరుగైన పారుశుధ్య నిర్వహణ అవశ్యకతను నొక్కి చెబుతూ ప్రణాళికాబద్ధంగా పనిచేసేలా స్వచ్ఛ ఆంధ్రకార్పో రేషన్‌ను ప్రోత్సహిస్తూ వచ్చారని గంధం చంద్రుడు తెలిపారు.పురపాలక శాఖ కమిషనర్ కేటేశ్వరరావు, సిఎంఓ అధికారులు పారిశుద్య నిర్వహణ పట్ల నిరంతరం సలహాలు ఇస్తూ రావటం వల్లే ఇన్ని సంవత్స రాలుగా ఈ ఘనతను దక్కించుకున్నామన్నారు.

## శ్రీకాళహస్తి ప్రతిష్టను ఇనుమడింపజేసిన టెన్నిస్: అంజూరు

**శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలను ఆధ్యాత్మికంగానే కాకుండా క్రీడాపరంగా టెన్నిస్ఇనుమడింపజేసిందని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శ్రీకాళహస్తిలోని ఎస్‌డికె నగర్‌లో ఏర్పాటు చేసిన విక్రమ్ టెన్నిస్ అకాడమి సారధ్యంలో జాతీయ స్థాయి సీనియర్ల టెన్నిస్ టోర్నమెంట్ జరుగుతోంది.ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సభకు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.సమావేశానికి అకాడమి నిర్వాహకులు డాక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో నాడు పరిపాలించిన రాజులు రిపబ్లిక్‌క్లబ్‌ను ఏర్పాటు చేసారన్నారు. శ్రీకాళహస్తిలో రాజుల కాలం నాటి క్రీడాకారులు టెన్నిస్‌లో రాణించారన్నారు. దాంతో రిపబ్లిక్ క్లబ్ సారధ్యంలో అంతర్జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు పాల్గొన్నారు.అలాంటి చరిత్ర శ్రీకాళహస్తికి ఉందన్నారు.

**క్రీడాకారులకు ప్రోత్సాహం:** శ్రీకాళహస్తిలో టెన్నిస్ క్రీడాకారులను ప్రోత్సహించుటకు ప్రభుత్వం ముందుకు వస్తుందన్నారు. అంతేకాక యువకుడైన



టెన్నిస్ ఆకాడమిలో మాట్లాడుతున్న అంజూరు తారక శ్రీనివాసులు

శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించుటకు తన వంతు సహాయ సహాకారాలను అందిస్తున్నారని వివరించారు. అంతేకాక ప్రభుత్వం క్రీడామైదానాలను అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకారులకు అన్ని రకాల సహాయ సహాకారాలందిస్తూ ప్రోత్సహిస్తున్నారని శ్రీనివాసులు వివరించారు.ఇక శ్రీకాళహస్తిలో గత కొన్ని సంవత్సరాలుగా టెన్నిస్ క్రీడాకారులను ప్రోత్సహించుటకు విక్రమ్ విద్యాసంస్థలు అకాడమి ఏర్పాటు చేయటమే కాకుండా క్రీడలను, క్రీడాకారులను ఉత్సాహపరచుటకు రెండు అకాడమిలను ఏర్పాటు చేసి ఆదరించటం అభినందనీయం అన్నారు. సమావేశంలో సుధాకర్‌యాదవ్, చంద్ర,ధనంజయులు తదితరులు పాల్గొన్నారు.

**సీనియర్ల ఉత్సాహం:** శ్రీకాళహస్తిలో విక్రమ్ టెన్నిస్ అకాడమి నిర్వహిస్తున్న సీనియర్ల జాతీయ స్థాయిపోటీలకు దేశ నలుమూలల నుంచి సుమారు 300మంది క్రీడాకారులు హాజరయ్యారు. కొందరు సీనియర్లు 75+ టెన్నిస్ అడుతుంటే చూపరులను ఆకట్టుకుంది.వారు ఎంతో శ్రద్ధగా పోటీలు పడుతుంటే చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుంది.

# తిరుమల సమాచారం





## వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజేష్‌బిందాల్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్, శ్రీలంక ఎంపి రాధాకృష్ణ, బెంగాల్ నటుడు జిత్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనంద నిలయంలో కొలువైన తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.





## 2024లో ఎపిలో కాంగ్రెస్‌పార్టీదే అధికారం

### కర్ణాటక మంత్రి కెహెచ్ మునియప్ప

**తిరుమల,జనవరి6ప్రభాతవార్తప్రతినిధి:** త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందని కర్ణాటక రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కేహెచ్ మునియప్ప జోస్యం చెప్పారు. 2024లో కాంగ్రెస్ పార్టీ విజయంసాధించాలని ఏడకొండల వేంకటేశ్వరుని



వేడుకున్నట్లు తెలిపారు. ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ధైర్యంగా ప్రజల్లోకి వెళ్ళాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని చెప్పారు. పార్టీ అధిష్టానం సారధ్యంలో పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు పార్టీ బలోపేతానికి అవసరమైన కృషి చేస్తున్నారన్నారు. శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి కర్ణాటక మంత్రి మునియప్ప శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయంవద్దకు వచ్చిన ఆయనకు ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు స్వాగతంపలికారు. అనంతరం మునియప్పతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు అందుకున్నారు.



## మొదటిఘాట్‌లో అదుపుతప్పిన లారీ

**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి వెళుతున్న మినీలారీ శనివారం మధ్యాహ్నం మొదటిఘాట్‌లో అదుపుతప్పింది. 26వ మలుపువద్ద లారీని అదుపుచేయలేక డ్రైవర్ గోడను ఢీకొన్నాడు. దీంతో పెద్దప్రమాదం నుండి బయటపడ్డాడు. ప్రమాదంతో ఘాట్‌లో వాహనాలు రాకపోకలు స్తంభించాయి.విజిలెన్స్ అధికారులు అక్కడకు చేరుకుని వాహనాన్ని తరలించడంతో ట్రాఫిక్ పునరుద్దరించారు.

## షర్మిల కాంగ్రెస్‌లో చేరడం వెనుక చంద్రబాబు: సజ్జల



**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం వెనుక చంద్రబాబు ఉన్నారనే విషయం స్పష్టమైందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.వైఎస్ మరణంలో ఇప్పటి పరిస్థితిని చూస్తుంటే కాంగ్రెస్‌పై పాత్ర ఉందన్న అనుమానాలు కలుగుతున్నాయన్నారు.కుటుంబాలను చీల్చి రాజకీయం చేయాలనుకుంటే నష్టపోయేది చంద్రబాబేనన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లా డుతూ ఒకప్పుడు బ్రదర్ అనిల్‌పై టీడీపీ విరుచుకుని పడేదన్నారు.ఇప్పుడు అదే అనిల్‌ను ఎత్తుకుని మోస్తుం దన్నారు.బ్రదర్ అనిల్‌పక్కన టీడీపీనేతలు ఫోటోలు దిగుతున్నారన్నారు. కాంగ్రెస్‌ది నీచ రాజకీయ మన్నారు. పులివెందుల నుంచి వైఎస్ విజయమ్మ పోటీ చేస్తే వైఎస్ వివేకానందరెడ్డిని పోటీ పెట్టిందన్నారు.షర్మిల కాంగ్రెస్‌లో చేరడం వెనుక చంద్రబాబు కుట్ర ఉందన్నారు.షర్మిల రాజకీయంగా ఎక్కడనుంచైనా ప్రాతినిధ్యం వహించవొచ్చు నన్నారు. సీఎం రమేష్‌కు సంబంధించిన సొంత విమానంలో షర్మిల.బ్రదర్ అనిల్ వెళ్ళా రన్నారు. ఎయిర్ పోర్టులో బీటెక్‌రవి, బ్రదర్ అనిల్‌కుమార్ భేటీ అయ్యారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌పై చంద్రబాబు కుట్ర అర్ధమవుతుందన్నారు.

# 8, 9 తేదీల్లో పాలిటెక్నిక్ విద్యార్థులకు జాబ్ మేళా

### సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి



**విజయవాడ,జనవరి6,ప్రభాతవార్తప్రతినిధి:** డిప్లొమా ఇంజనీర్ ట్రైనీ పోస్టులకు జనవరి 8, 9 తేదీల్లో ఉద్యోగ మేళా,అంత ర్జాతీయ సంస్థ సుజ్లాన్ గ్లోబల్ సర్వీసెస్‌లో అవకాశాలు డిప్లొమా మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాలలో 2022, 2023 సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో పాటు, నుండి 3 సంవ త్సరాల అనుభవం కలిగియున్న అభ్యర్థుల కోసం విశాఖ వేదికగా జాబ్ మేళా నిర్వహి స్తున్నట్లు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పునరుత్పాదక ఇంధన పరిష్కారాల ప్రొవైడర్‌గా ఉన్న సుజ్లాన్ గ్లోబల్ సర్వీసెస్ ద్వారా దేశవ్యాప్తంగా డిప్లొమా ఇంజనీర్ ట్రైనీ అవకాశాల కోసం ఉద్యోగ మేళా నిర్వహించటం జరగనుం దన్నారు. జనవరి 8, 9 తేదీలలో విశాఖపట్నంలోని గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్‌లో దీనిని నిర్వహిస్తున్నామని నాగరాణి తెలిపారు. వేగంగా విస్తరిస్తున్న పునరుత్పాదక ఇంధన రంగంలో ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు అంది పుచ్చుకునేలా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదనపు సమాచారం కోసం సాంకేతిక విద్యాశాఖ ట్రైనింగ్, ప్లేసెమెంట్ విభాగం అధికారులను 7382082692, విశాఖపట్నం గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీ రింగ్ సిబ్బందిని 7382463 845 నెంబర్‌లలో నంప్రదించవచ్చని చదల వాడ నాగరాణి వివరించారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
RFP Tender Notice No.: 72/2023-24/SE-II/EE-III/DB/GVMC/ Dt: 02.01.2024
Number of Works : 1 - (one), Value of Works (ECV) : R.F.P. Tender
Downloading Starting Date : 02.01.2024 @ 3.00 P.M.,
Downloading End Date : 09.01.2024 @ 3.00 P.M.,
Last Date for Submission of bid : 09.01.2024 @ 4.00 P.M.,
Further details at http://www.apeprocurement.gov.in,
O/o the Executive Engineer (PW-III) Division, Ph: 98489 33239. For Commissioner

05ATP27_05ATP27.qxd 06-01-2024 PM 10:49 Page 1



# ఇంటింటికీ అయోధ్య నుండి వచ్చిన రాములోరి అక్షింతలు

**- హారతులతో ఊరేగింపు నిర్వహించి కందారమ్మ ఆలయం చేర్చి పూజలు**

ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త



ఉరవకొండలో ఆయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని అంక్షితను ఊరేగిస్తున్న దృశ్యం

రామజన్మభూమి అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామమందిరంలో సీతారామ సమేత లక్ష్మణ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన జరుగనున్న నేపధ్యంలో అయోధ్య నుండి శ్రీరామ తీర్థ ట్రస్టు పంపిన స్వామివారి అంక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమం ఉరవకొండలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. శనివారం పట్టణంలోని ఎస్సీ కాలనీలోగల కందారమ్మ ఆలయానికి వచ్చిన అక్షింతలను ఆలయ నిర్వహణ బాధ్యులు, విశ్రాంత సీడీపీఓ యం.రామాంజినమ్మ ఆధ్వర్యంలో యువతులు హారతులతో ముందు నడవగా వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అక్షింతలను ఆలయానికి చేర్చి ప్రత్యేక పూజలు చేసి ఇంటింటికీ పంపిణీ చేపట్టారు. కాగా అంక్షితలను బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కట్టుబడి సురేష్‌బాబు ఆధ్వర్యంలో పట్టణంలోని 11వ వార్డులో స్వయం సేవకులు సుదర్శన్, హనుమంతరెడ్డి, వేల్పుల శివ, హరి, రాముడు తదితరులతో కలిసి ఇంటింటికీ పంపిణీ చేశారు.

# దేశంలోనే నెలకు రూ.3వేల పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్..!

**- మాటిస్తే మడమ తిప్పని నాయకుడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి- వజ్రకరూరులో జరిగిన పెంచిన పింఛన్ పంపిణీలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త



పింఛన్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

దేశంలోనే నెలకు సామాజిక భద్రత ఫించన్ 3వేల రూపాయలు ఇస్తున్నది ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేనని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. వజ్రకరూరు మండల కేంద్రంలోని జనార్ధన వెంకటేశ్వరస్వామి మినీ కళ్యాణ మండపంలో శనివారం జరిగిన పెంచిన వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా జరిగిన సభలో వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాటిస్తే మడమ తిప్పరని ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99శాతం హామీలను అమలు చేసిన ఏకైన ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర సృష్టించారన్నారు. అధికారంలోకి వచ్చే సమయంలో రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా దేశంలో మరే ఇతర రాష్ట్రాల్లోనూ అమలు జరుగనన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఒక్క పైసా కూడా దుర్వినియోగం జరుగకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగన్ పాలన ఒక సువర్ణ అధ్యాయమని రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ఆయన్ను మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో 66.34 లక్షల మందికి నెలకు 2వేల కోట్ల రూపాయలను సామాజిక భద్రత పింఛన్లుగా అందిస్తుండటం ఎంతో గొప్ప విషయమని జగన్మోహన్‌రెడ్డి గొప్ప మనసున్న మానవతావాదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలలిత, ఎంపీపీ రమావత్ దేవిబాయి. వైస్ ఎంపీపీ సుశీలరాణి, సుంకమ్మ, మార్కెట్ యార్డు చైర్ పర్సన్ బోయ సుశీలమ్మ, వైసీపీ రాష్ట్ర నాయకులు ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ సోమశేఖరరెడ్డి, సర్పంచులు జగదీష్, సురేంద్ర, శివాజీనాయక్, కమలమ్మ, ఎంఎల్ఓ తేజేశ్వరరెడ్డి, వైసీపీ నాయకులు సుధీర్‌రెడ్డి, వెంకటరెడ్డి, డిష్ సురేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు

**- పాఠశాలలకు, కళాశాలకు వెళ్లి అందించిన జైకిసాన్ ఫౌండేషన్ చైర్మెన్ నాగమల్లి ఓబులేష్**

ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త



వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందిస్తున్న జై కిసాన్ ఫౌండేషన్ చైర్మెన్ నాగమల్లి ఓబులేష్

డిసెంబర్ 23న జరిగిన జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు విశిష్టతపై నియోజకవర్గ వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించి వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఫౌండేషన్ చైర్మెన్ నాగమల్లి ఓబులేష్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందించారు. శనివారం ఆయా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లిన ఆయన పోటీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని రైతులను పరిరక్షించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతన్నారు. రైతు ఆనందంగా ఉంటేనే దేశం సుభీక్షంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఉమ్మడి ప్రిన్సిపాల్ మమత, ఒకేషన్ విభాగం ఇంచార్జ్ ప్రసాద్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఖాదర్, వజ్రకరూరు మండల విద్యాధికారి ఎర్రిస్వామి, హైస్కూల్ హెచ్ఎం కృష్ణానాయక్, ఉపాధ్యాయులు శంకర్, విజయలక్ష్మి, ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల హెచ్ఎం విక్రమ్, మహేశ్వరి పాఠశాల ఉపాధ్యాయురాలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# పాముదుర్తి విద్యార్థులకు స్కౌట్స్ సర్టిఫికెట్లు ప్రదానం

బుక్కపట్నంరూరల్, జనవరి 03, ప్రభాతవార్త



స్కౌట్స్ సర్టిఫికెట్లతో విద్యార్థులు దృశ్యం

మండల పరిదిలోని పాముదుర్తి నందు గల జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠవాల నందు స్కౌట్ పిల్లలకు తృతీయ సోపాన్ సర్టిఫికెట్‌లు ప్రధానోపాధ్యాయురాలు వెంకటనరసమ్మ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్కౌట్స్ అనేది పిల్లల్లో క్రమశిక్షణ పెంపొందిస్తుందని, భూకంపాలు, వరదలు లాంఇ మయాల్లో స్కౌట్స్ సేవలు ఎంతో అభినందనీయమన్నారు. అంతేకాకుండా పిల్లలకు పైచదువులు చదవడానికి ఐఐటి, ఎంబిబిఎస్, సీట్లలో వీరికిరిజర్వేషన్‌తో పాటు రైల్వేలో జాబ్స్ కూడా ఈ స్కౌట్ కోటాలో వస్తాయన్నారు. ఈ పాఠశాలలో మొత్తం 42 మంది స్కౌట్ పిల్లలు ఉన్నారని, వీరందరినీ స్కౌట్స్ మాస్టర్స్‌గా తీర్చిదిద్దినందుకు ఈ పాఠశాల పిడిగా పని చేస్తున్న ఎన్.వి.రమణను హెచ్ఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయనీ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### నియోజకవర్గ సమస్యలు తెలుసుకునేందుకు

# నేనే పాదయాత్ర చేపట్టా

**- పరిటాల శ్రీరామ్**

ధర్మవరం, జనవరి 6 ప్రభాతవార్త



పరిటాల శ్రీరామ్‌కు గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

రౌడీఇజం లేని ధర్మవరాన్ని నిర్మించడమే లక్ష్యంగా పన చేస్తానని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగా 3వ రోజు ఆయన పలు కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. 32వ వార్డు పరిధిలోని సత్యసాయి నగర్‌లో ఉన్న అన్నపూర్ణేశ్వరి దేవాలయం నుంచి పాదయాత్రను ప్రారంభించారు. అక్కడి నుంచి గిర్రాజు కాలనీ దుర్గా నగర్, సుందరయ్య నగర్, ప్రియాంక కాలనీ, లక్ష్మిచెన్నకేశవపురం, 25వ వార్డు ఇందిరమ్మ కఆలనీ వరకు పాదయాత్ర సాగింది.



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న దృశ్యం

మొత్తం ఎనిమిది వార్డుల్లో 3వ రోజు పాదయాత్ర జరిగింది. పాదయాత్రలో ముఖ్యంగా పింఛన్లు, రేషన్‌కార్డులు, డ్రైనేజీ రోడ్డు సమస్యలతోపాటు అభివృద్ధికి సంబంధించిన కొన్ని విషయాలను శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. మరోవైపు స్వయం సహాయక సంఘాల ప్రతినిధులకు సంబంధించి సుమారు నాలుగు కోట్ల రూపాయల డబ్బును పక్కదారి పట్టించినట్లు శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై విచారణ జరిపించి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశ్యారు. తేదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే దీనిపై ప్రత్యేక కమిషన్ వేసి ఎంక్వైయిరీ చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. మూడు రోజులుగా పాదయాత్రలో అనేక సమస్యలు తన దృష్టికి తీసుకొస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇప్పటి వరకు గుడ్ మార్నింగ్ ద్వారా ఏం సమస్యలు పరిష్కరించారని ఆయన ప్రశ్నించారు. పైగా నేను పాదయాత్ర చేస్తుంటే నా వద్దకు / సమస్యలు తీసుకురావద్దని బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ప్రజలు కూడా ఎవరినో చూసి భయపడాల్సిన అవసరం లేదని కచ్చితంగా తెలుగుదేశం పార్టీ మీకు అండగా ఉంటుందని ధైర్యంగా బయటికి వచ్చి సమస్యలు చెప్పాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ చౌదరి, కమతం కాటమయ్య, పురుషోత్తం గౌడ్, మేకపాటి రామాంజినేయులు, ఆర్ఎంపి డాక్టర్ సురేంద్ర, సనత్‌కుమార్, ఆదినారాయణ, పోతుకుంట లక్ష్మన్న, సాకే మద్దిలేటి పవిత్ర, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహం ముందు అంగన్‌వాడీల మౌన నిరసన..!

**- ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం దారుణమని ఆవేదన**

**- 26వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల నిరవధిక సమ్మె**

ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు మౌనంగా నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించమంటే రాష్ట్ర ప్రభుత్వం తమపై ఎస్మా ప్రయోగించడం దారుణమంటూ అంగన్‌వాడీలు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్దగల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు మౌన నిరసన నిర్వహించారు. వేతనాలు పెంచాలని, సుప్రీం కోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ అమలు చేయాలన్న తదితర డిమాండ్లతో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె శనివారం 26వ రోజు కొనసాగింది. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగిస్తూ వారు చేస్తున్న సమ్మెను నిషేదిస్తూ అంగన్‌వాడీలను అత్యవసర సేవల కింద తీసుకొస్తూ జీఓ నంబర్-2ను జారీ చేసి ఆరు నెలలపాటు సమ్మెలు, నిరసనలు నిషేదమని ఉత్తర్వులు వెలువరించిందని అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. తాము గొంతెమ్మ కోర్కెలు కోరడంలేదని నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీను అమలు చేసి తెలంగాణ కంటే వేతనం ఎక్కువ పెంచాలని, గ్రాట్యుటీ అమలుచేసి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. తమ సమ్మెను ఆది నుంచే అణచివేయాలని ప్రభుత్వం చూస్తూ వచ్చిన ప్రభుత్వం చివరికి ఎస్మా ప్రయోగించిందని ఇది న్యాయం కాదని వాపోయారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్ల పంపిణీ

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 6 ప్రభాతవార్త



నూతన పెన్షన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

పట్టణ పరిధిలో దొడగట్టలో వైఎస్ఆర్ పింఛన్ల పంపిణి కార్యక్రమం జగనన్న 3వేలు రూపాయలు అవ్వా తాతలకు ఇవ్వ డం చాలా సంతోషకరం అని కౌన్సిలర్ అబ్రహం దొడగట్ట సూరి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ.. జగన్ ఏ విధంగా పెంచి అందిస్తామన్న పెన్షన్‌ను 3వేలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారమే దొడగట్టలో పింఛన్ల కొత్తవి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు గోవిందప్ప, గంగన్న, బసిరెడ్డి, సవరప్ప, పాలన్ను, సచివాలయం సిబ్బంది వాలెంటీర్స్ పాల్గొన్నారు.

# జిసిటిఏ క్యాలెండర్ల ఆవిష్కరణ

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 6 ప్రభాతవార్త



జిసిటిఏ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం ఎస్ విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.జయరామరెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం జిసిటిఏ ఆవిష్కరణ జరిగింది. అనునిత్యం అధ్యాపకులు, విద్యార్థుల సమస్యను పరిష్కరించడంలో సంఘాల పాత్ర చాలా కీలకమైందన్నారు. ఈసందర్భంగా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిటిఏ జిల్లాప్రధాన కార్యదర్శి డాక్టర్ కోనంకి శ్రీధర్, సభ్యులు జువాలజీ లెక్చరర్, చాముండేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.శేషయ్య, ఐక్యూఎసి కోఆర్డినేటర్ సూర్య నాగిరెడ్డి, అధ్యాపకులు హరిచంద్ర, డాక్టర్ పి.ఎస్.శ్యామ్‌ప్రసాద్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేద్దాం

**- ఉమా మహేశ్వర్‌నాయుడు**

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 6 ప్రభాతవార్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉమా మహేశ్వర్‌నాయుడు

రాబోయే ఎన్నికల్లో కళ్యాణదుర్గంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త సైనికునిలా పని చేద్దామని కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వర్‌నాయుడు పిలుపునిచ్చారు. శనివారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమామహేశ్వర్‌నాయుడు మాట్లాడుతూ.. మన పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఇప్పటికే పలు కార్యక్రమాలుద్వారా ప్రజల్లోతిరుగుతూ అందరిని చైతన్యవంతం చేస్తున్నాడని మన నియోజకవర్గంలో కూడా అన్ని మండలాల్లో ఎస్సీ, బిసి, మైనార్టీ వర్గాల్లో చైతన్యం తీసుకొచ్చే విధంగా సమావేశాలు నిర్వహించి ఆయా వర్గాలో తెలుగుదేశంపార్టీ ప్రాధాన్యతను వివరిద్దామని ఉమా మహేశ్వర్‌నాయుడు కోరారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో బిసిల సంక్షేమ దిశగానే పని చేసిందని వేలాది కోట్ల నిధులతో బిసిలను, ఎస్సీలను, మైనార్టీలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు అమలు చేసి గతంలో ఆదుకుందని, ఈ విషయాలన్నింటినీ మరోసారి ఆయా వర్గాలకు గుర్తుచేసి పార్టీని మరింత బలోపేతం చేద్దామని ఉమా మహేశ్వరనాయుడు పిలుపునిచ్చారు.

# రూ.10 లక్షల నగదు సీజ్

శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 06, ప్రభాతవార్త ప్రతినిధి:



సీజ్ చసిన నగదును చూపుతున్న సెబ్ అధికారులు

కర్ణాటక సరిహద్దు చెక్ పోస్టు అయి కొడికొండ వద్ద సెబ్ అధికారులు రూ.10 లక్షల నగదు పట్టుకొని సీజ్ చేశారు. కొడికొండ చెక్‌పోస్టు వద్ద సెబ్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా, సబ్ ఇన్‌స్పెక్టర్ మరియు సిబ్బంది మధ్యాహ్నం సమయంలో కర్ణాటక రాష్ట్రం చిక్‌పబళ్ళాపూరకు చెందిన మహమ్మద్ అలీ అనే వ్యక్తికి చెందిన ఒక స్కూటిని ఆపి తనిఖీ చేయగా, అందులో 10 లక్షల నగదు డిక్కీలో దాచుకొని వెళుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఎటువంటి బిల్లులు, రసీదులేనందున నగదును సెబ్ పోలీసులు జీఎస్టి అధికారులకు , ఇతర అధికారుల సమక్షంలో సీజ్ చేసి ఆధాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగించడం జరిగిందన్నారు.

# మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన కార్మికులు

పుట్టపర్తిటౌన్, జనవరి 06, ప్రభాతవార్త



మున్సిపల్ కార్యాలయంకు తలుపులు వేసి నిరసన తెలుపుతున్న కార్మికులు

పారిశుద్ధ్య కార్మికులు, డ్రైనేజీ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన మ్మె 12వ రోజుకు చేరుకుంది. శనివారం మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలియజేశారు. అనంతరం సిఐటియునాయకులు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంనుముట్టడించి అందులో పి చేస్తున్న కమీషనర్, ఉద్యోగులను మున్సిపల్ చైర్మన్‌ను, వైసిపి నాయకులు బయటకు పంపి తలుపులు వేసి కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణ మాట్లాడుతూ, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించే వరకు ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పర్మినెంట్ చేసేవరకు సమాన పనికి సమాన వేతనం ఇచ్చే వరకు పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. ఇప్పటికే పట్టణంలో పారిశుద్ధ్య కార్మికుల సమ్మెతో గుట్టలుగుట్టలుగా చెత్తా చెదారం పెరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని, అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు సైతం విద్యుత్ దీపాలు, త్రాగునీటి సరఫరా చేయక పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు గౌసులు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియుపట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్, మున్సిప్ యూనియన్ ఆయకులు నాగార్జున, పెద్దన్న, గోవిందు, నరసింహులు, రామయ్య, ఇంజనీరింగ్ కార్మికులు రామదాసు, రమేష్, డ్రైనేజీ కార్మికులు నాగరాజు, నాగభూషణ, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

# వధన్య టాలెంట్ టెస్ట్ బహుమతులు ప్రదానం

కొత్తచెరువు, జనవరి 06, ప్రభాతవార్త



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

గత సంవత్సరం డిసెంబర్ 17న వధన్య జనసొసైటీ అధ్యక్షులు అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో వధన్య టాలెంట్ టెస్ట్‌నునిర్వహించగా, ప్రతిభ కనబరచిన విద్యార్థులకు శనివారం ఆర్‌డిటి అధ్యక్షులు మాంచుఫెర్రర్ సతీమణి విశాల ఫెర్రర్ ద్వారా బహుమతులు ప్రదానోత్సవం నిర్వహించారు. కొత్తచెరువు మండల కేంద్రంలోనిశ్రీసత్యసాయి జూనియర్ కళాశాల ఆవరణంలో వధన్య టాలెంట్‌టెస్ట్ బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విశాలఫెర్రర్‌తో పాటు కేంద్రసాహిత్య అకాడమీఅవార్డు గ్రహీత బండినారాయణస్వామి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్ విజయానందం, లేబర్ కమీషనర్ విజయకుమార్ రెడ్డి, పర్యావరణ వేత్త ఎస్.కె.లెనిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వధన్య టెలెంట్ టెస్ట్‌కు జిల్లా వ్యాప్తంగా 2 వేల మంది విద్యార్థులు పాల్గొనగా, 35 మంది అత్యుత్తమ ప్రతిభకనబరచిన విద్యార్థులను ఎంపిక చేసి బహుమతులు,మెమొంటోలతో పాటు పారితోషికంను ప్రదానంచేశారు. అవకాశాలను అందిపుచుకొని ప్రతిఒక్కరూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలి విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమ నిర్వహకుడు అశోక్‌ను ముఖ్యఅతిథులుప్రత్యేకంగా అభినందించారు.

# స్పాంజ్ ఐరన్ రవాణాల లారీల సమ్మె విరమణ

**బళ్లారి, జనవరి06, ప్రభాతవార్త;** స్పాంజ్ ఐరన్ రవాణా చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 3వ తేదీ నుంచి జరుపుతున్న లారీల సమ్మెను జిల్లా చేంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ మధ్యవర్తిత్వం జరిగిన సభ సఫలీకృతం కావడంతో సమ్మెను విరమించుకుంటున్నట్లు లారీ యజమానులు ప్రకటించారు. లారీ యజమానుల సంఘం నాయకులు స్పాంజ్ ఐరన్ ఓర్ పరిశ్రమల సంఘం నాయకుల మధ్య బళ్లారి జిల్లా వాణిజ్య, పారిశ్రామిక సంస్థ కార్యాలయం సభా భవనంలో సభ జరుగగా స్పాంజ్ ఐరన్ తరలింపుకు రవాణా చార్జీలు పెంచేందుకు ఫ్యాక్టరీల యాజమాన్యాలు సుముఖత వ్యక్తం చేయడంతో సమ్మె విరమించాలని చేంబర్ సంస్థ నాయకులు తెలపగా అందుకు అంగీకరించి సమ్మెను విరమిస్తున్నట్లు లారీల యజమానుల సంఘం పదాధికారులు తెలిపారు. చేంబర్ సంస్థ అధ్యక్షుడు బి.మహారుద్రగౌడ, ఉపాధ్యక్షుడు యశ్వంత్‌రాజ్, గౌరవ కార్యదర్శి కె.సి.సురేష్‌బాబులు సంస్థ పరంగా చొరవ తీసుకుని రాజీ మూలకంగా సమస్యను పరిష్కరించడంలో సఫలీకృతులయ్యారు. బళ్లారి జిల్లా లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు పెద్దన్న, గౌరవాధ్యక్షుడు ఎస్.ఓబులేష్, కార్యదర్శి ఎ.ఎన్.బసవరాజ్, స్పాంజ్‌ఐరన్ అసోసియేషన్ పదాధికారుల సమక్షంలో చర్చ జరిగింది. ఇదే సందర్భంలో స్పాంజ్‌ఐరన్ రవాణా ధరల నూతన ఒప్పందం చేసుకుని కొత్త ధరలు జూన్ 2024 వరకు ఉండేలా అంగీకరించినట్లు తెలిసింది.



సమ్మెను విరమింప జేస్తున్న బళ్లారి చేంబర్ సంస్థ పదాధికారులు

# వైసిపి నుండి టిడిపిలో చేరిక...

**కండువా కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి కాలవ**



తెదేపా పార్టీ కండువా కప్పుతున్న మాజీ మంత్రి కాలవ..

కణేకల్లు, జనవరి 06 ప్రభాతవార్త:

మండల పరిధిలోని సొల్లాపురం గ్రామానికి చెందిన వైయస్ఆర్‌సిపి ఎంపిటిసి కేశవరెడ్డి కుటుంబం మరియు ఇతరులు దాదాపు 50కుటుంబాలు మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారు రాయదుర్గం పట్టణంలోని తెదేపా పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు సమక్షంలో పార్టీ కండువాలు వేసుకొని పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆది నుండి బడుగు, బలహీన వర్గాల పార్టీ అని, తెలుగుదేశం పార్టీ అవలంబిస్తున్న విధి విధానాలను నచ్చి పార్టీలో చేరామన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు తమవంతు కృషిచేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు

**- జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి**

లేపాక్షి, జనవరి 6 ప్రభాతవార్త



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్‌పి మాధవరెడ్డి



పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్‌పి

నేటి ఆధునిక సమాజంలో ప్రజల పట్ల పోలీసులు తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి మాధవ రెడ్డి పేర్కొన్నారు. శనివారం లేపాక్షి పోలీసు స్టేషన్‌ను ఆయన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాఎస్‌పి మహిళాపోలీసులతో పలువిషయాలపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా పోలీసులు సైబర్ నేరాలు, దిశా యాప్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు కనిపిస్తే వారి వివరాలు సేకరించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకరావాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి జాబితాను పోలీసు ఉన్నతాధికారులకు అందచేయాలన్నారు. అనంతరం పోలీసు సిబ్బందితో ముఖాముఖి చర్చించారు. పోలీసులు తమ తీరును మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. వృత్తినైపుణ్యాలతో పాటు సాంకేతిక పరంగా నైపుణ్యం కలిగి వుండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వివిధ సమస్యలతో పోలీసుస్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. న్యాయపరమైన సమస్యలను వెంటనే పరష్కరించి పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకాన్ని పెంచాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణతో పాటు దొంగతనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి సమయాల్లో పోలీసులు గస్తీలను అధికం చేయాలన్నారు. సాయంత్రం సమయాల్లో పోలీసులు రహదారిపై పోలీసింగ్ నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో సమస్యలకు కారణమయ్యే వారిపై ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరూ ప్రశాంతంగా వుండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రానున్న రోజుల్లో పోలీసులు సమిష్టిగా కృషి చేసి సమస్యలను తుడిచి వేసేందుకు కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలో పరిస్థితులను అవగతం చేసుకోవాలన్నారు. సమస్యలు ఉత్పన్నం కాకుండా అప్రమత్తంగా వుండాలని సూచించారు. మండల సరిహద్దుల్లో పోలీసులు అప్రమత్తంగా వుంటూ అక్రమ రవాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వాహనాలను తరుచూ తనిఖీలు చేపట్టాలని సూచించారు. బాధితులను పోలీసులు అండగా వుండి న్యాయపరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్‌పి ఆదేశించారు. అనంతరం హిందూపురం సర్కిల్, లేపాక్షి పోలీసుస్టేషన్లలోని రిసెప్షన్, లాకప్‌గది, కంప్యూటర్ గది, రైటర్ గదులను పరిశీలించారు. పోలీసుస్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ఆయా పోలీసుస్టేషన్లలో నమోదైన కేసులను సమీక్షించారు. కేసులు నమోదుతో ప్రారంభమైన చార్జిషీట్‌దాఖలు దాకా ఆ తరువాత కోర్టుకు వెళ్లే వరకు క్రమపద్ధతిలో చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా ఎస్‌పి వెంట హిందూపురం డిఎస్‌పి కంజాక్షన్, హిందూపురం రూరల్ సిఐ వేణుగోపాల్, సిసి రాఘవేంద్ర, ఎస్ఐ గోపి, మహిళా పోలీసులు, సిబ్బంది, తదితరులు వున్నారు.

# 10న బళ్లారి మేయర్ ఎన్నికలు..... పాలికె కార్యాలయం వద్ద నిషేదాజ్ఞలు జారీ

**- జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా ఆదేశం**



జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా

**బళ్లారి, జనవరి06, ప్రభాతవార్త;** బళ్లారి మహానగరపాలికె మేయర్ స్థానానికి ఈనెల 10వ తేదీన ఎన్నికలు జరగనున్నట్లు, మహానగరపాలికె కార్యాలయం చుట్టూ 500 మీటర్ల పరిధిలో నిషేదాజ్ఞలు జారీ చేస్తూ జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా ఆదేశించారు. ఎన్నికలు జరిగే రోజూ హెచ్చు సంఖ్యలో ప్రజలు గుంపులుగా రాకూడదు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిపేందుకు సీఆర్‌పీసీ చట్టం-1973 కాలమ్ 144 కింద ఉత్తర్వులు అమలులోకి తెచ్చినట్లు జిల్లాధికారి ఆదేశాల్లో పేర్కొన్నారు. రెండుసార్లు వాయిదా పడిన బళ్లారి మేయర్ ఎన్నికలు తిరిగి ఈనెల 10వ తేదీన జరుగుతుండడం శుభపరిణామం. కాంగ్రెస్ సభ్యుల మధ్య నెలకొన్న విబేధాలు, గ్రూపుయిజం, నాటకీయ పరిణామాల నేపథ్యంలో ఎన్నికలు వాయిదా పడుతూ వచ్చాయి. తన ప్రతిష్టగా ఉన్న మేయర్ ఎన్నికలు ఎట్టకేలకు ఈనెల 10వ తేదీన జరిపేందుకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర, కాంగ్రెస్ పార్టీ నేతలతో కాంగ్రెస్ సభ్యుల్ని సమావేశపరిచి మేయర్ ఎన్నికల్లో అభ్యర్థిని దాదాపు ఖరారు చేసినట్లు తెలిసింది. 10న ఎన్నికలు జరుగుతున్నందున అందరి దృష్టి నగరపాలికె కార్యాలయం మీద కేంద్రీకృతమై ఉంది.

06ATP27_06ATP27.qxd 06-01-2024 PM 10:39 Page 1



## గత ఏడాది ఏప్రిల్ 15 నుండి వచ్చిన ఫారమ్-6 వివరాలు ఇవ్వండి..!

**- దరఖాస్తులను బీఎల్ఓల చెక్‌లీస్టులు లేకుండా ఏఈఆర్ఓలే గంపగుత్తగా ఒకే చేశారు - రాజకీయ పార్టీ సమావేశంలో ఆరోపించిన బెలుగుప్ప మండల టీడీపీ నాయకులు - ఫారమ్-6 దరఖాస్తుల రిజెక్ట్ జాబితాలు ఇచ్చి కారణాలు తెలియజేయాలని డిమాండ్**

ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఏఈఆర్ఓ, తహశీల్దార్ జి.శ్రీధరమూర్తి



ప్రశ్నిస్తున్న బెలుగుప్ప మండల టీడీపీ నాయకులు మల్లికార్జున

ఉరవకొండ నియోజకవర్గంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా గత ఏడాది ఏప్రిల్ 15 నుండి ఇప్పటి వరకు ఫారమ్-6 ద్వారా కొత్తగా ఓటర్లుగా చేరడానికి వచ్చిన దరఖాస్తుల వివరాలను అందించాలని బెలుగుప్ప మండలంకు చెందిన టీడీపీ నాయకులు తిప్పయ్య, మల్లికార్జున కోరారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏఈఆర్ఓ, తహశీల్దార్ శ్రీధరమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో తిప్పయ్య, మల్లికార్జున మాట్లాడుతూ ఫారమ్-6 వివరాలు కావాలని గడిచిన 4 సమావేశాల నుండి తాము అడుగుతున్నా ఇవ్వడంలేదని వాపోయారు. ఫారమ్-6 దరఖాస్తులపై బీఎల్ఓలు క్షేత్రస్థాయికి వెళ్లి సరైన ధృవీకరణ పత్రాలు సేకరించి విచారణ జరుపలేదన్నారు. కొందరు ఏఈఆర్ఓలు గత ఏడాది నవంబర్ 22న అర్ధరాత్రి వరకు కార్యాలయాల్లో కూర్చొని బీఎల్ఓల చెక్‌లీస్టులతో సంబంధం లేకుండా ఏకపక్షంగా దరఖాస్తులన్నింటినీ గంపగుత్తగా ఒకే చేశారని ఆరోపించారు. కనీసం తమకు ఫారమ్-6 రిజెక్టెడ్ జాబితాలైనా ఇస్తే కారణాలను పరిశీలించి మరొకమారు సదరు వ్యక్తులతో దరఖాస్తులు చేయించడానికి వీలుంటుందని కోరారు. జనసేన ప్రతినిధి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఫారమ్-6,7,8 ధరఖాస్తుల వివరాలను జండర్ల వారిగా ఇవ్వాలని కోరగా సీపీఎం ప్రతినిధులు మధుసూదన్, రంగారెడ్డి స్వరం కలిపారు. ఈఆర్ఓ కనీసం ఈ సమావేశానికైనా వస్తారనుకుంటే ఈసారి రాలేదని తాము సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడంలేదని రాజకీయ పార్టీలతో నిర్వహిస్తున్న సమావేశాలకు అర్థం లేకుండా పోతోందని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఈఆర్ఓ శ్రీధరమూర్తి మాట్లాడుతూ జిల్లాకు గవర్నర్ రావడంచేత ఈఆర్ఓ రాలేకపోయారన్నారు. ఈనెల 22న ఓటర్ల జాబితా తుది డ్రాఫ్ట్ రోల్‌ను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈనెల 9వ తేదీ నుండి 12 వరకు వివిధ దరఖాస్తులు తీసుకోవడం జరుగుతోందని ఆపై విచారణ జరిపి వాటిపై నిర్ణయం తీసుకుంటామన్నారు. పర్మినెంట్ మైగ్రేట్ వారి నుండి సరైన సంజాయిషీ, ఆధారాలు తీసుకొని ఏదో ఒక చోట ఓటును కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ మొత్తం ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకే జరుగుతాయని ఇందులో అలాంటి అవకతవకలకు తావులేదన్నారు. గతనెల 9 నుండి 6వ తేదీవరకు అన్ని ఫారమ్‌ల దరఖాస్తులు 6,294 వచ్చాయన్నారు. ఇందులో ఫారమ్-6 దరఖాస్తులు 1,258, ఫారమ్-7 దరఖాస్తులు 2,367, ఫారమ్-8 దరఖాస్తులు 2,669 ఉన్నాయని వెల్లడించారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మునీంద్ర, సీనియర్ సహాయకులు సాయిక్రిష్ణవంశీ, వైసీపీ ప్రతినిధి తిప్పయ్య, టీడీపీ ప్రతినిధి రాజేష్, కాంగ్రెస్ ప్రతినిధి సోనియా శీనా, బీజేపీ ప్రతినిధి హరిప్రసాద్‌చౌదరి, సీపీఎం ప్రతినిధులు మధుసూదన్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రానున్న చిక్కులు గమనించిన ముఖ్యమంత్రి జగన్

**- సూట్‌కేసులు సర్దుకుంటున్న వైసిపి నేతలు**

**- ధర్మవరంలో కేతిరెడ్డిని గద్దె దింపడమే తన ఏకైక లక్ష్యం**

**- ధర్మవరం జనసైనికుడు చిలకం మధుసూధనరెడ్డి**

ధర్మవరం టౌన్; జనవరి 6 ప్రభాతవార్త



చిలకం మధుసూధనరెడ్డి

భవిష్యత్తులో రానున్న చిక్కులను గమనించిన ముఖ్యమంత్రితో పాటు వైసిపి ఎంఎల్ఎలు తమ సూట్‌కేసులు ఇప్పటికే సర్దుకుని సిద్దంగా ఉన్నారని ధర్మవరం జనసైనికుడు చిలకం మధు సూధనరెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం తన నివాసంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం కోల్పోయాక ఇతర ప్రాంతాలకు పోయి చేయాల్సిన వ్యాపారాలపై దృష్టి పెట్టారని ఆయన వైసిపి నేతలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మరీ ముఖ్యంగా ధర్మవరం ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇప్పటికే గుర్రాల కోటలో దీపాలు వెలిగించలేదని, లైట్ హౌస్‌లో లైటు తీసేశారని, గుర్రాలను, బోట్‌లను కనిపించకుండా దాచేశారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వైసిపి పనిఅయిపోయిందని ఆయన వ్యంగంగా అన్నారు. ఈ విషయం తనసర్వేలు వెల్లడించడంతో జగన్ కంగుతిన్నారన్నారు. ఎంఎల్ఎలను ముక్కుమొహం తెలియని ఇతర నియోజకవర్గాలకు మార్చడాన్ని కూడా పలువురు వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ అంగనవాడీలు, పారిశుద్య కార్మికులు, ఉద్యోగ, ఉపాధ్యాయులతో పాటు పలు కార్మిక సంఘాలు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది చేస్తున్న ఆందోళనలు, ధర్నాలు, సమ్మెలతో రాష్ట్రం ఆందోళానాంధ్ర ప్రదేశ్‌గా మారిందన్నారు. వారాలు గడుస్తున్నా ఆందోళనకారులను పట్టించుకున్న పాపాన పోలేదని, ఎన్నికలకు ముందు ఇబ్బడి ముబ్బడిగా ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేకపోవడంతో పలు వర్గాలు ప్రభుత్వానికి ఎదురుతిరుగుతున్నాయని ఆయన విమర్శించారు. మార్చాల్సింది ఎంఎల్ఎలను కాదని, ముఖ్యమంత్రిని మారిస్తే పాలన కుదుటపడుతుందన్నారు. గతంలో చేసిన తప్పుడుపనులను మరిపించేందుకు ప్రజలకు వంగివంగి దండాలు పెడుతున్నాడని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలిసిన విషయాన్నే పదేపదే చెప్పి ప్రజలకు విసుగు తెప్పిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇకనైనా ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలు మానాలని ఆయన హితవు పలికారు. పొత్తుల్లో భాగంగా సీట్ల విషయంపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆ విషయం టిడిపి జనసేన అధినేతలు చూసుకుంటారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటుతో పాటు ధర్మవరంలో ఎంఎల్ఏ కేతిరెడ్డి వ్యతిరేక ఓటును చీలనివ్వమన్నారు. రెండు ప్రతిపక్ష పార్టీల నాయకుల(గోనుగుంట్ల సూర్యనారాయణ, పరిటాల శ్రీరామ్)మధ్య మధ్యవర్థిత్వం వహించేందుకు కూడా తాను సిద్దమన్నారు. స్థానిక టిడిపి, బిజెపి అధినాయకుల వర్గపోరు కేతిరెడ్డిని సంతోషపెడుతోందని, అది తాత్కాళికమేనని ఆయన తెలిపారు. ధర్మవరం సీటును జనసేనకే కేటాయించాలని కోరతామన్నారు. జనసేన పార్టీ రాష్ట్రంలో కీలకభూమిక పోషిస్తుందన్నారు.. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని తాను శిరసావహిస్తానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## మండలంలో పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి, జనవరి 6 ప్రభాతవార్త



కందిపంటలో పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు

మండలంలోని పలు గ్రామాలలో అధికారులు కంది పంటలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. శనివారం ఏఎస్ఓ లక్ష్మినరసింహాశర్మ పర్యవేక్షణలో మండలంలోని మాల్యవంతం గ్రామంలో రైతు నారాయణకు చెందిన 541, 2 సర్వే నెంబరులో, అనంతసాగరం గ్రామంలో రైతు ఈశ్వరయ్యకు చెందిన490,1సర్వేనెంబరులో, తంభాపురం గ్రామంలో రైతు సాకే నారాయణమ్మకు చెందిన సర్వేనెంబరు 8, 3లో సాగు చేసిన కందిపంటలో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ పంటకోత ప్రయోగాలలో విఎస్ఏ లావణ్యలత, విఏఏ సునీత, ఏఈఓ ఉపేంద్రరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో నేడు సామాజిక సాధికార బస్సు యాత్ర, బహిరంగ సభ

**-బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు తరలివచ్చి జయప్రదం చేయండి**

**-పిలుపునిచ్చిన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త



ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో ఆదివారం (నేడు) మధ్యాన్నం వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర, బహిరంగ సభ జరుగనుంది. ఇందుకోసం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ సభ జరిగే పాత బస్టాండ్ ఆవరణంలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ సామాజిక సాధికార బస్సు యాత్రలోభాగంగా మధ్యాన్నం 1 గంటకు జాతీయ రహదారికి పక్కనగల సత్యం కన్వెన్షన్ హాల్‌లో పలువురు సామాజిక సేవకులు, మేధావులు, విశ్రాంత ఉద్యోగులు తదితరులతో ముఖాముఖి జరుగుతుందన్నారు. మధ్యాన్నం 3 గంటలకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి బస్సు యాత్ర ప్రారంభమై అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగుతుందన్నారు. అక్కడ రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్‌తోపాటు దివంగత సీయం వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహాలకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మంత్రులు, నాయకులు పూలమాలవేసి నివాళులర్పిస్తారన్నారు. అనంతరం పాత బస్టాండ్‌కు చేరుకొని అక్కడ జరిగే భారీ బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జిల్లాఇంచార్జ్‌మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మంత్రిఉషశ్రీచరణ్, మాజీమంత్రి శంకర్‌నారాయణ, ఎమ్మెల్సీ పోతుల సునీత, బాపట్లఎంపీ నదిగం సురేష్, అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, నియోజకవర్గ పరిశీలకులు వాసు, తదితరులు పాల్గొంటారన్నారు. నియోజకవర్గంలోని బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వివిధ సంస్థల ఛైర్మెన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, వివిధ కమిటీల బాధ్యులు సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## కన్నుల పండువగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

**- లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు**

ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త



శ్రీవారి పల్లకీ ఉత్సవంలో పాల్గొన్న ఈఓ కె.విజయ్‌కుమార్

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం మార్గశిర శుద్ధ దశమి శనివారం సాయంత్రం శ్రీవారి పల్లకీ ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి్చన ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి శెనగల వ్యాపారికి తీవ్ర గాయాలు

**- మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలింపు**

ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త



తీవ్రంగా గాయపడిన శెనగల వ్యాపారి ఉదయ్‌కుమార్

ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామం వద్ద శనివారం ఉదయం ద్విచక్ర వాహనం అదుపుతప్పి జరిగిన ప్రమాదంలో అనంతపురానికి చెందిన శెనగల వ్యాపారి ఉదయ్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. ఉదయ్‌కుమార్ ఉదయం తన ద్విచక్రవాహనంలో చాబాలకు రైతుల నుండి శెనగలు కొనగోలు చేయడానికిగాను వెళుతుండగా గ్రామ సమీపంలో అతను నడుపుతున్న వాహనం అదుపుతప్పగా కిందపడ్డ అతనికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ప్రమాద సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకొని అతన్ని చికిత్స నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించింది. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి

గోరంట్ల,జనవరి 6,ప్రభాతవార్త:



పోస్టర్లు అవిష్కరిస్తున్న దృశ్యం

కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానంను రద్దు చేయాలని పిఎస్‌యూతో పాటు మరో 15 విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో యునైటెడ్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా పేరుతో జనవరి 12వ తేదీ దేశ రాజధాని ఢిల్లీలో జరుగు పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రగతి శీల విద్యార్థి సంఘం అధ్వర్యంలో శనివారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాగుకుందామనే డిమాండ్లతో పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 50 వేల మంది విద్యార్థి సంఘాల నాయకులు,విద్యార్థులు బారి ఎత్తున పాల్గొననున్నట్లు తెలిపారు. అదేవిధంగా గత 9 సంవత్సరాలుగా బీజేపి ప్రభుత్వం దేశ సంపదను అమ్మేస్తూ ఉద్యోగ అవకాశాలు లేకుండా చేయడం జరుగుతుందని విద్యార్థి నిరుద్యోగ యువత దేశంలో బీజేపిని వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌యూ నాయకులు శివకుమార్,ప్రశాంత్,రవి,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అగళి సంత మార్కెట్‌ను పునరుద్దరించండి

అగళి, జనవరి 6 ప్రభాతవార్త

అగళి సంతమార్కెట్ గత 50 ఏళ్లుగా జరిగేది. వివిధ గ్రామాల ప్రజలు, వ్యాపారస్తులు అక్కడికి చేరి పెద్ద ఎత్తున సంత మార్కెట్ నిర్వహించేవారు. గొర్రెలు, మేకలతోపాటు, ఆవులు, ఎనుమల మార్కెట్ ప్రత్యేకంగా జరిగేది. పండ్లు కూరగాయలు ఇతరాత్ర దినసరి వస్తువుల అంగళ్లు బాగా జరిగేవి. వారానికి సరిపడు కూరగాయల పళ్లను మార్కెట్‌లోనే విక్రయించేవారు. కరోనా రావడంతో తాత్కాలికంగా నిలిచిన సంత మార్కెట్ మూడేళ్ల అవుతున్నా మార్కెట్ తెరవకపోవడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎంపిపి రేణుకా కామరాజుతోపాటు సర్పంచు లక్ష్మిమ్మ హనుమంతరాయప్ప కూడా నీరు, ఇతర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని అంటున్నారు. సంత మార్కెట్ ఉంటే వచ్చి పోయే వారితోపాటు బిజినెస్ పరంగా ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. తమలపాకులు, పళ్లు, చేపలు, మటన్‌మార్కెట్, హోటళ్లు, కుమ్మరి వస్తువులు, తొట్టెలు, ఇలాంటివన్నీ ప్రత్యేకంగా సంత మార్కెట్‌లో దొరికేవి, ప్రస్తుతం మార్కెట్‌నిలిచిపోవడంతో అగళి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంత మార్కెట్‌ను తిరిగి ప్రారంభిస్తే పంచాయితీకి ఆదాయంతోపాటు ప్రజలకు కూడా ఎంతో సౌకర్య వంతంగా ఉంటుందని ప్రజలు అనుకుంటున్నారు.

## 26వ రోజుకు చేరుకున్న అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్‌ల సమ్మె

గోరంట్ల,జనవరి 6,ప్రభాతవార్త:



రిలే నిరాహార దీక్షలో అంగన్వాడి కార్యకర్తలు

తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్లు చేపట్టిన సమ్మె శనివారంకు 26వ రోజుకు చేరుకోగా 20 మంది అంగన్వాడీ కార్యకర్తలు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉపవాస దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ముఖ్య మంత్రి గతంలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటి అమలు చేయాలని రాష్ట్రంలోని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లగా మార్చాలని ఈ డామాండ్స్ అన్ని మా వనతిగి స్వీకరించి ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి వెంటనే నెరవేర్చాలని అంగన్వాడీ ఉద్యోగులు కోరుయున్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ లీడర్స్ జ్యోతి,పద్మా,అరుణ,భాగ్యమ్మ,విజయ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్‌ను సమాధి చేసి నిరుద్యోగులను నట్టేట ముంచిన ఘనుడు జగన్‌మోహన్‌రెడ్డి

**- ప్రభుత్వంపై ధ్వజం ఎత్తిన తెలుగు యువత నాయకులు**

గోరంట్ల,జనవరి 6,ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ యువనేత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ దినబాబు ఆదేశాల మేరకు హిందూపురం పార్లమెంట్ తెలుగు యువత నాయకుల ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణం తెలుగు యువత కార్యాలయంలో శనివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నేను అధికారంలోకి వచ్చిన వెంటనే 2లక్షల 30వేల ఉద్యోగాలు భర్తీ చేస్తానని మోసపూరిత వాగ్దానాలతో గద్దె నెక్కిన జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఐదు సంవత్సరాల కాలంలో నిరుద్యోగులను మోసం చేశారని గత టిడిపి పాలనలో రెండు సార్లు,డీఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి 18 వేల ఉద్యోగాలు,అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ, బీసి,మైనారిటి,బ్రాహ్మణ కార్పోరేషన్‌ల ద్వారా సబ్సిడీ కింద రుణాలను మంజూరుచేసి స్వయంఉపాధి కల్పించారు. కానిజగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా కేవలం రాజకీయా లబ్ది కోసమే వందల కోద్ది కార్పోరేషన్లు ఏర్పాటు చేసి యువతు స్వయం ఉపాధి కల్పించ లేకపోయారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో డ్రగ్స్ గంజాయి,మద్యం మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేశారని,ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక గత నాలుగెళ్లలో 21,571 మంది ఆత్మహత్యకు పాలకు పాల్పడ్డారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడనఇడ గద్దె దింపాలని నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. జాబు రావాలంటే బాబు రావాలి అనే నినాధంతో వైసిపి పార్టీనీ బుస్థాపితం చేద్దాం అని తెలుగు యువత నాయకులు ద్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎగువింటి శ్రీనివాసులు,రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్,రాష్ట్ర కార్యదర్శి నరేష్ కుమార్ యాదవ్,పార్లమెంట్ నిర్వహక కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి,కురుబ శ్రీధర్,మల్లాపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ ఎత్తున తరలి వెళ్లిన రొద్దం వైసీపీ శ్రేణులు

రొద్దం, జనవరి 6 ప్రభాతవార్త



పెద్ద ఎత్తున స్వాగతం పలకడానికి వెళ్తున్న వైసీపీ శ్రేణులు

నూతన సమన్వయకర్త పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన మంత్రి ఉషాశ్రీ చరణ్ పెనుకొండకు వస్తున్న సందర్భంగా మండలంలోని వైసీపీ శ్రేణులు స్వాగతం పలకడానికి భారీఎత్తున వైసీపీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు రొద్దం వైఎస్ఆర్‌సిపి సర్కిల్‌కు మండలంలో దాదాపు 65 వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు చేరుకుని వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జోహార్ వైఎస్ఆర్ సిపి అంటూ ఉషాశ్రీ చరణ్ నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలు చేసి తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మకులప్ప సి.నారాయణరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, చిన్న మ ంతుడు సర్పంచులు రామచంద్రరెడ్డి, శేఖర్‌రెడ్డి, బోయ కిష్టప్ప, కలిపి ఎంపిటిసి నాగేంద్ర, లోచర్ల కిష్టప్ప, ఈశ్వర్, సదాశివరెడ్డి, సనావుల్లా, హరి వెంకటేష్, నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు లేని మండలంగా తీర్చి దిద్దుదాం..

**- రాజేంద్రప్రసాద్ - జీఓ నెంబర్ 31, 39లపై అవగాహన పెంచుకోండి**



సమావేశంలో మాట్లాడతున్న ఏపి బాలల హక్కుల పరిరక్షణ కమిటి సభ్యులు రాజేంద్ర ప్రసాద్

మడకశిర టౌన్, జనవరి 6 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంతోపాటు మడకశిర మండలంలో బాల్య వివాహాలు జరగని మండలంగా తీర్చి దిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మడకశిర ఎంపిడిఓ కార్యాలయం సమావేశ భవనంలో ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ సమితి మండల కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి తహశీల్దారు హసీనా సుల్తాన్, ఏఓ ఆరాధ్య, ఎస్ఐ లోకేష్, జిల్లా బాలల హక్కుల పరిరక్షణ అధికారి మహేష్, ఆర్డిటి రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున, సిడిపిఓ నాగమల్లేశ్వరి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా ఆంధ్ర రాష్ట్రంలోని అనంతపురంజిల్లాలో బాలల వివాహాలు అధికంగా జరుగుతున్నాయని ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన సర్వేలో వెల్లడించారని ఇది బాధాకరమన్నారు. కావున సభ్యులు గ్రామస్థాయిలో బాల్య వివాహాల నిర్మూలన పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డిటి రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున, ఎమ్మార్వో హసీనా సుల్తాన్, మండల విద్యాశాఖ అధికారి నరసింహమూర్తి తదితర అధికారులు మాట్లాడుతూ.. శ్రీ సత్యసాయి జిల్లాలో అధికంగా బాల్య వివాహాలు జరుగుతున్నాయి. అవగాహన లోపంతో బాల్య వివాహాల్లో మడకశిర మండలం ముందుంజలో ఉంది. కాబట్టి ప్రతి ఒక్కరూ పిల్లలకు అవగాహన కల్పించి బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి అధికారి ఆదినారాయణ, సామాజిక కార్యకర్త ఆనంద్, గ్రామ మహిళా పోలీసులు, పంచాయితీ కార్యదర్శిలు, రెవెన్యూ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి టీం లీడర్ ఆదినారాయణ, విఆర్ఓలు, మహిళాపోలీసులు, పంచాయితీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఉద్యమాన్ని విరమించబోవు

గుత్తి, జనవరి 6 ప్రభాతవార్త



శిబిరంలో గద్దె చెబుతూ నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కల్పించినప్పటికి తమ న్యాయసమ్మతమైన డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు తమ ఆందోళన విరమించే పరిస్థితి లేదని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు తమ డిమాండ్ల కోసం చేపట్టిన ఆందోళన కార్యక్రమం శనివారం 25వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్‌వాడిహెల్పర్ భారతి గద్దె చెప్పే వేషదారణలో అంగన్‌వాడిల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నిర్మల, మల్లేష్, రామకృష్ణ, రమేష్, అంగన్‌వాడినాయకులు శోభారాణి, కళ్యాణి, పార్వతి, జయలక్ష్మి, నాగరత్న, బావమ్మ, రోజీమేరీ, కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

మడకశిర టౌన్, జనవరి 6 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ నాగమల్లేశ్వరి

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో ఆర్‌డిటి మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరోణ అందరి బాధ్యత అనే కార్యక్రమం టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షత నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మడకశిర ప్రాజెక్టు మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని నాగమల్లేశ్వరి, ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు రామాంజినమ్మ, మడకశిర ప్రాజెక్టు మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని నాగమల్లేశ్వరి మ ఆట్లాడుతూ.. చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానసిక, శారీరక ఒత్తిడికి గురి కావడం, ప్రసవ సమయంలో తల్లిబిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు. అలా కాకుండా బాల్య వివాహాలు చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించినా, హాజరైనా ప్రతి ఒక్కరూ శిక్షార్హులు అన్నారు. ఆర్‌డిటి టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ.. సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్ర రూపం దాల్చిందని బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేదింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను, వారికున్న హక్కులను జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపు హక్కు కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపియు సిబ్బంది ఆనంద్, ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీలో ఏపి ముందంజ

తాడిమర్రి, జనవరి 6 ప్రభాతవార్త



పెన్షన్లను పంపిణీ చేస్తున్న డిసిఎంఎస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి

దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే అధిక మొత్తంలో పెన్షన్లు పంపిణీ చేసే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలబడిందని అందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కారణమన్నారు. ఇతర రాష్ట్రాల్లో కేవలం 1000, 2000 మాత్రమే ఇస్తుండగా ఆంధ్రలో 3వేలు పెన్షన్ ఇస్తూ వృద్దులను, వికలాంగులను, పలు రకాల చేనేత పెన్షన్లు, తదితర వాటికి ఇస్తున్న పెన్షన్లు అధిక మొత్తంలో చెల్లిస్తున్నారని కొనియాడారు. ముఖ్య మంత్రి ఆశయాన్ని దృష్టిలో ఉంచుకుని రాబోయే ఎన్నికల్లో జగన్‌ను గెలిపించాల్సిన బాధ్యత మీఅందరిపై ఉందని ఆయన కోరారు. శనివారం తాడిమర్రి సచివాలయంలో ఏర్పాటుచేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అర్హులైన వారెవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఇందుకు వాలెంటీర్లు ఇంటింటికీ వెళ్లి గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయలక్ష్మి, సచివాలయాల కన్వీనర్లు శివపల్లి సాయినాథ్‌రెడ్డి, ఎల్ఐసి మాధవరెడ్డి, మోదువుల కుంట రామకృష్ణారెడ్డి, మండల వైకాపా కన్వీనర్ బేల్దారి రామాంజినేయులు, దాడితోట సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సుప్రీకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి పుట్టపర్తి పర్యటన

పుట్టపర్తి, జనవరి 06, ప్రభాతవార్త

సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ ఆదివారం పుట్టపర్తికి కుటుంబ సమేతంగా విచ్చేస్తున్నట్లు అధికార వర్గాలు ఒక ప్రకటనలో తెలియజేశాయి. ఆయన 7వ తేది మధ్యాహ్నం బెంగుళూరు విమానాశ్రయం నుండి రోడ్డు మార్గం గుండా 04:10 గంటలకు పుట్టపర్తి ప్రశాంతి నిలయం చేరుకుంటారన్నారు. అక్కడ భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకొని రాత్రికి ప్రశాంతి నిలయంలోనే బస చేయనున్నట్లు తెలియజేశారు. సోమవారం ఉదయం 09:00 గంటలకు తిరిగి భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకుంటారని, అనంతరం ఉదయం 10 గంటలకు సీనియర్ ఐఎఎస్,ఐపిఎస్ అధికారులను ఉద్దేశించి ప్రసంగిస్తారని, ఉదయం 11:00 గంటలకు తిరిగి బెంగుళూరు విమానాశ్రయంకు బయలుదేరి వెళ్ళనున్నట్లు తెలియజేశారు.

## టిడిపితోనే బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి

**- సామకోటి ఆదినారాయణ**

బుక్కపట్నంరూరల్, జనవరి 06, ప్రభాతవార్త



మావేశంలో మాట్లాడుతున్న సామకోటి ఆదినారాయణ

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, సంక్షేమం, రాజకీయ స్వాతంత్ర్యం టిడిపి వల్లే సాధ్యమౌతుందని శ్రీసత్యసాయి జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం బిసినాయకులతో కలసి ఆయన మాట్లాడుతూ, బిసిల రక్షణ కోసం ఎస్‌సి, ఎస్‌టి తరహాలో ప్రత్యేక చట్టం తీసుకువస్తామని, యువగళం పాదయాత్రలో నారాలోకేష్ బాబు తెలియజేశారన్నారు. ఇది మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమౌతుందన్నారు. జగన్ ప్రభుత్వం బిసిలకు తీవ్ర అన్యాయం చేస్తోందని, వైసిపి ప్రభుత్వంలో దాడులు,అ క్రమ కేసులు పెరిగాయని, ఆదర సహా వంద సంక్షేమ పథకాలు రద్దు చేసిన ఘనత ఈ సైకోకే ఉందన్నారు. ప్రభుత్వం వచ్చాక నూలు, పట్టుపై సబ్సిడీ ఎత్తివేసిందని,టిడిపి అధికారంలోకి రాగానే నూలు, సిల్క్, సబ్సిడీ తిరిగి పునరుద్దరిస్తామన్నారు. వ్యవసాయ పెట్టుబడులు తగ్గించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రంగప్ప, మల్లప్ప, వీరనారాయణ, కేశప్ప జయరాం, ఈశ్వరయ్య, మంజు, మహేష్, ఆంజనేయులు, సత్యం, రెడ్డిపల్లి పీట్ల రమణ, వెంకటరాముడుతదితరులు పాల్గొన్నారు.

07ATP06_07ATP06.qxd 06-01-2024 PM 10:40 Page 1



## ఎమ్మెల్యే పరామర్శ,ఆర్థిక సాయం

యాడికి, జనవరి 6 ప్రభాతవార్త



రైతులకు ఆర్థిక సాయం చేస్తున్న ఎమ్మెల్యే

మండలంలోని చింతలాయపల్లి గ్రామంలో శనివారం ప్రమాదవశాత్తు 4 గడ్డివాములు అగ్నికి ఆహుతయ్యాయి. బాధితులు గొల్ల లక్ష్మయ్య, పుల్లారెడ్డిలను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరామర్శించారు. అనంతరం ఆ రైతులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఆయనతో పాటు మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాలా రమేష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, కాసా చంద్రమోహన్, వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

యల్లనూరు, జనవరి 6 ప్రభాతవార్త



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి దంపతులు

మండలంలోని తిమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం పనులను శనివారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరిశీలించారు. అనంతరం ఆలయ శిఖరగోపురంకు సంబంధించి రాయి ఏర్పాటు పూజల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి దంపతులు పాల్గొన్నారు. వారిచేత అర్చకులు పూజలు జరిపించారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, జనవరి 6 ప్రభాతవార్త



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రి పట్టణంలోని పుట్లూరు రోడ్డులో వున్న పద్మావతి ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన వివాహ వేడుకకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేతో పాటు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం - లారీ ఢీ

-ఇరువురు మృతి

యాడికి, జనవరి 6 ప్రభాతవార్త



మృతి చెందిన వడ్డె సునీల్ బాబు (ఫైల్‌ఫోటో)



ప్రమాదంలో మృతి చెందిన మోహన్

మండలంలోని రాయలచెరువు గ్రామం ఆదర్శ పాఠశాల సమీపంలో శనివారం జాతీయ రహదారిపై లారీ - ద్విచక్రవాహనం ఢీ కొన్న సంఘటనలో ఇరువురు యువకులు మృతి చెందినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. గుత్తి వైపు నుండి తాడిపత్రి వైపు వెళుతున్న భారీ లారీ, తాడిపత్రి నుండి గుత్తి వైపుకు ద్విచక్ర వాహనము వెళుతూ వాహనాన్ని అధిగమించే సందర్భంలో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ద్విచక్రవాహనంలో ప్రయాణం చేస్తున్న ఇరువురు కర్నూల్ జిల్లా ప్యాపిలి మండలం పిఆర్‌పల్లి గ్రామానికి చెందిన వారని వారిలో ఒకరు లక్ష్మినారాయణ కుమారుడు వడ్డే సునీల్ (21), మరొకరు మోహన్‌గా గుర్తించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ గురు ప్రసాద్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్ఐ కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

## కోమలిలో పర్యటించిన సాయిప్రతాప్‌రెడ్డి



వృద్ధురాలికి పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలోని కోమలి గ్రామంలో యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమపథకాలను వివరించారు. అనంతరం ప్రజల యోగక్షేమాలు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫించన్లు సక్రమంగా అందుతున్నాయా అని వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైసిపిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు బైండోవర్



రౌడీషీటర్లను బైండోవర్ చేయిస్తున్న దృశ్యం

యల్లనూరు, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలోని వాసా పురం, వెన్నపూసపల్లి గ్రామాలకు చెందిన 17 మంది రౌడీషీటర్లను శనివారం స్థానిక తహ శీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేయించినట్లు ఎస్ఐ ధరణిబాబు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో వుంచుకుని రౌడీషీటర్లను తహశీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేయించారు.

## గడ్డివాములు దగ్ధం

యాడికి, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలోని చింతలా యపల్లి గ్రామంలో గొల్ల లక్ష్మయ్య, పుల్లారెడ్డిలకు చెందిన 4 గడ్డివాములు ప్రమాదవశాత్తు శనివారం అగ్నికి ఆహుతయ్యాయి. ఎస్ఐ గురు ప్రసాద్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని జరిగిన సంఘటనపై వివరాలు నమోదు చేసుకున్నారు.



అగ్నికి ఆహుతవుతున్న గడ్డివాములు

## మున్సిపల్ కార్యాలయంలో చెత్త వేసి నిరసన తెలిపిన కార్మికులు



మున్సిపల్ కార్యాలయంలో చెత్త వేసి నిరసన తెలుపుతున్న కార్మికులు

తాడిపత్రిఅర్బన్, జనవరి 6 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ప్రైవేటు కార్మికులు శనివారం చెత్త వేసి నిరసన తెలిపారు. 12 రోజుల నుండి నిరసన చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. మా సమస్యలను మున్సిపల్ అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా అర్థం చేసుకునే స్థితిలో లేరని మేము రోజు చేసే పని దురా వ్వసనతో కూడుకున్నది కాబట్టి ఇలా నిరసన చేపడితే ఇలాంటి దుర్వాసన పనులు కార్మికులు చేస్తున్నారా అని అధికారులకు అర్థం కావాలనే ఈవిధంగా నిరసన చేపట్టినట్లు కార్మికులు పేర్కొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన జె.సి దివాకర్‌రెడ్డి



వధూవరులతో జె.సి దివాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జనవరి 6 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనరసింహ (లచ్చి) అన్నగారి కుమార్తె వివాహానికి శనివారం మాజీ ఎంపి జె.సి దివాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జె.సి నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## వివాహానికి హాజరైన ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, జనవరి 6 ప్రభాతవార్త



నూతన వధూవరులతో ఫయాజ్‌బాష

పట్టణంలోని పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో శనివారం జరిగిన బోడా యిపల్లి వారి వివాహానికి వైసిపి నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్‌చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాష ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జనవరి 6 ప్రభాతవార్త



వధూవరులతో సాయిప్రతాప్‌రెడ్డి

పట్టణంలో శనివారం జరిగిన పలు వివాహ వేడుకలకు యువ నాయకులు కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## ఇంటింటికి శ్రీరాముని అక్షింతలు పంపిణీ



అక్షింతలు, కరపత్రాలను అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జనవరి 6 ప్రభాతవార్త

అయోధ్యలో దివ్యమైన భవ్యమైన రామమందిర నిర్మాణం, శ్రీరామచంద్రమూర్తి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా పూజించిన అక్షింతలను దేశం మొత్తం పంపిణీ చేయాలనే ఆయోధ్య రామాలయం ట్రస్ట్ వారి పిలుపు మేరకు శనివారం పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో ఇంటింటా శ్రీరాముని అక్షింతలను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో శ్రీవాణి, పద్మ, కళ్యాణిల ఆధ్వర్యంలో ఇంటింటికి అక్షింతలు, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ నెల 22వతేదీన ఆయోధ్యలో శ్రీరామచంద్రమూర్తుల విగ్రహప్రతిష్ఠ రోజు ప్రతి ఒక్కరూ 5 దీపాలు (రామ జ్యోతులు)ను వెలిగిస్తూ పెద్దఎత్తున పండుగ చేసుకోవాలని వారు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో రంగనాథ్‌రెడ్డి, ఆంజనేయులు, రామచంద్ర, ల్యాచ్ చిన్న, సాయి, మందల శివ, వేణుగోపాల్, నందగోపాల్, ఈశ్వర్‌రాజు, కృష్ణ, వెంకట్, రామ్‌నాథ్, రామాంజి, సంజీవరెడ్డి, నాగన్న, సీమన్న, హనుమంతరెడ్డి, శివారెడ్డి, వెంకటసుబ్బయ్య, కుళ్లాయప్ప, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జనవరి 6 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తాడిపత్రి పట్టణానికి చెందిన పారిశ్రామికవేత్త గురుమూర్తి రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి శనివారం పట్టణంలోని గురుమూర్తి ఇంటి వద్దకు చేరుకుని ఆయన భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు.

## సబ్‌జైలులో సోషల్ ఇన్నుబేషన్ సెంటర్ ప్రారంభం

తాడిపత్రిఅర్బన్, జనవరి 6 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సబ్‌జైలులో సోషల్ ఇన్నుబేషన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు సబ్‌జైలర్ కరిముల్లా తెలిపారు. ఇందులో భాగంగా జైలుకు వచ్చిన ముద్దాయిలకు మానసిక పరిస్థితి గురించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైలర్ కరిముల్లాతో పాటు ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ దాని, డాక్టర్ కేశవానంద, లాయర్ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.



ఖైదీలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## సి.ఎం.గా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే రాష్ట్రం బాగుపడుతుంది



పెంచిన పెన్షన్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న మండల వైసిపి నాయకులు

నల్లచెరువు, జనవరి 6, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయం నందు పెంచిన వైఎస్సార్ పెన్షన్ కానుకను కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ముందుగా మండల వైసిపి నాయకులు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాను ఇచ్చిన మాట ఏనాడూ తప్పలేదని, అవ్వతాతల వికలాంగులు, వితంతువుల జీవితాలలో వెలుగులు నింపే విధంగా నేడు పెన్షన్ పంపిణీలో మరో రూ. 250 రూపాయలు పెంచుతూ రూ. 3వేల రూపాయలను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి నెల 1వ తేది సూర్యోదయం కంటే మునుపే గ్రామ, వార్డు వాలంటీర్ ఇంటి వద్దనే పెన్షన్ అందజేస్తున్నారనీ, గతంలో ఇటువంటి పరిస్థితి ఎన్నడూ లేదన్నారు. ఏనాడు కూడా వివక్షత అన్న పదం చోటు ఇవ్వకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ కూడా సంక్షేమ ఫలాలు అందజేయడం జరుగుతున్నదన్నారు. జగనన్న ఎప్పుడూ నిరంతరం ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం జగన్‌మోహన్‌రెడ్డి పాటుపడుతున్నారనీ, వారికి రాబోవు రోజులలో మనందరి అండదండలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ శకుంతల, ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, మండల కన్వీనర్ హైదర్‌వలి, సహకార సంఘం అధ్యక్షులు కుర్లి జయచంద్రారెడ్డి, సర్పంచ్ పంచరత్నమ్మ, శ్రీనాథ్‌రెడ్డి, రమణారెడ్డి, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మీదేవి, సద్దపల్లి సుమియా,జెసిఎస్ రాజశేఖర్, మాజీ ఆలయచైర్మెన్ ఆనంద్‌రెడ్డి, నాగభూషణయాదవ్ సూర్యనారాయణరెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## మండలంలో పూల శ్రీనివాసరెడ్డి పర్యటన

-వైసిపి పార్టీని మూడోసారి మెజార్టీతో గెలిపించాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపు



కొండా మల్లికార్జున గృహంలో వైసిపి నాయకులతో సమావేశమైన పూల

తనకల్లు, జనవరి 6, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బాలసము ద్రం పంచాయతీ కొక్కంటి క్రాస్ నందు అగ్రి అడ్వైజరీ బోర్డ్ చైర్మెన్ కొండమల్లికార్జున తన స్వగృహం నందు ఇచ్చిన తేనేటి విందులో వైసిపి రాష్ట్ర సిఈసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పూల శ్రీనివాసరెడ్డి స్థానిక వైసిపి నాయకులతో మాట్లాడుతూ వైసిపి నాయకులు, కార్యకర్తలు బేధాభిప్రాయాలు లేకుండా పని చేయాలని సూచించారు. అంతేకాకుండా తనకల్లు మండలం, దిగువ తొట్లిపల్లి పంచాయతీ మబ్బువారిపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి రాజారెడ్డి తండ్రి గొల్లపల్లి వెంకటశివారెడ్డి పెద్దకర్మ కార్య క్రమంలో పూల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది. అనం తరం మండల పరిదిలోని సిఆర్‌పల్లి మాజీ సర్పంచ్ చాంద్‌బాషా తన స్వగృహం నందు ఇచ్చిన తేనేటి విందులో వైసిపి రాష్ట్ర సిఈసి సభ్యులు పూలశ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అనంతరం మండలంలోని తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించి అందరూ కలిసి కట్టుగా ఉండి కదిరి నియోజకవర్గంలో వైసిపి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాలని పూల శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండకమర్ల ముస్తఫా, సానే జనార్ధన్‌రెడ్డి, అగ్రిఅడ్వైజరీ బోర్డ్ చైర్మెన్ కొండమల్లికార్జున, అశోక్‌రెడ్డి, ఎం లక్ష్మీపతి, గోర ంట్ల కుల్లాయప్ప, బి.గణపతిరెడ్డి, కె. రహంతుల్లా, దస్తగిరి, గౌస్‌పీర్, ఎన్ శివకుమార్, తలమర్ల పవన్‌కుమార్, లక్ష్మీరెడ్డి,మాజీ సర్పంచ్ చాంద్‌బాషా, నరసింహులు, రమణ, పూల ప్రకాష్‌రెడ్డి, సానే అమర్ నాథ్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దకర్మలో పాల్గొన్న పూల శ్రీనివాసరెడ్డి



పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొన్న పూల శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు

తనకల్లు, జనవరి 6, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దిగువతొట్లిపల్లి గ్రామ పంచాయతీలోని మబ్బువారిపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి రాజా రెడ్డి తండ్రి గొల్లపల్లి వెంకటశివారెడ్డి పెద్దకర్మ కార్యక్రమానికి వైసిపి సిఈసి సభ్యులు పూలశ్రీనివాస్‌రెడ్డి పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార ్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలూరుకోనలో ధనుర్మాసం పూజలు

తాడిపత్రిరూరల్, జనవరి 6 ప్రభాతవార్త



శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

ధనుర్మాసం పురస్కరించుకుని మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార ్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.

## 8న తలనీలాల వేలం పాట

తాడిపత్రిరూరల్, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో తలనీలాలకు సంబంధించి ఈ నెల 8వతేదీ సోమవారం ఉదయం 11 గంటలకు కోనలోని ఆలయం ఆవరణలో వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఆలయ కమిటీ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డిలు తెలియచేశారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి 8 నుండి 2025 జనవరి 7వతేదీ వరకు భక్తులు స్వామివారికి సమర్పించే తలనీలాలు ప్రోగు చేసుకునేందుకు సంబంధించి 50 వేల రూపాయల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని వారు తెలియచేశారు.

## గాడిద పాలకు బలే డిమాండ్

నంబులపూలకుంట, జనవరి 6, ప్రభాతవార్త:

గతంలో గాడిద పాలు కావాలంటే ఇతర ప్రాంతాలకు కష్టాలు పడుతూ వెళ్ళేవారని, ఇప్పుడు ఆ కష్టాలు లేవు. మండల వ్యాప్తంగా దాదాపు మహారాష్ట్ర నుండి 30 గాడిదలు వచ్చాయి. వారు ఇంటింటికి వచ్చి వారే స్వయంగా పాలు పితికి వీధి వీధికి వెళ్ళి గాడిద పాలు అమ్మో... అంటూ అమ్ముతున్నారు. ఒక పాలాడి పాలు రూ. 300 రూపాయలు ఉండటం విశేషం. గాడిద పాలు బలే డిమాండ్ ఉందని ప్రజలు వాపోతున్నారు.

## జీవో నెంబర్ 2 ఉపసహంరించుకోవాలి

- ఆర్సీపి డివిజన్ కార్యదర్శి మున్నా

ఓబుళదేవరచెరువు, జనవరి 6, ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న మున్నా

అంగన్‌వాడీల సేవలను అత్యవసర సేవలుగా పరిగణిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 2ను ఉపసంహరించు కోవాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ డివిజన్ కార్యదర్శి మున్నా పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ...ఎస్మా చట్టం పరిధిలోకి అత్యవసర సేవలు మాత్రమే వస్తాయన్నారు. అంగన్‌వాడీలు ఎలా అత్యవసర పరిధిలోకి వస్తారో అయన అపరిపక్వ పాలనకు నిదర్శనం అన్నారు. ఎన్నికల ముందు వారికి తెలంగాణాకంటే అదనంగా వెయ్యి రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి అది అమలు చేయకుండా ఎస్మా చెట్టం ఎలా ప్రయోగిస్తారని సిఎం జగన్‌పై మండి పడ్డారు. అంగన్‌వాడీలకు ఇచ్చేది అతి తక్కువ జీతం అన్నారు. ఒ వైపు సంక్షేమం పేరుతో బటన్ నొక్కుతూ మరోవైపు ధరలు పెంచుతుంటే అంగన్‌వాడీ కేంద్రాలు ఎలా నిర్వహించాలి, వారి కుటుంబ పోషణ, పిల్లల చదువులు ఎలా చదివించుకోవాలో ఆలోచించాలన్నారు. అంతే కాకుండా వారికి ప్రభుత్వ పథకాలు వర్తించకుండా ఆపేసి వారి జీవితాలతో చలగాటం అడుతున్నాడన్నారు. సలహాదారులు మాటలు పక్కన పెట్టి వాస్తవాలను గ్రహించాలని జగన్‌కు హితవు పలికారు. అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో మహిళా నాయకురాలు శివమ్మ పాల్గొన్నారు.

## షేక్‌నిజాంను పరామర్శించిన సామకోటి

ఓబుళదేవరచెరువు, జనవరి 6, ప్రభాతవార్త



నిజాంను పరామర్శిస్తున్న సామకోటి

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, టిఎన్‌టియుసి నియోజకవర్గ కన్వీనర్ షేక్ నిజాంను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆది నారాయణ పరామర్శించారు. పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ అసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకుని అసుపత్రిలో ఉన్న నిజాంను శనివారం కలిశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి చారు. సామకోటితో పాటు పలువురు టిడిపి నాయకులు నిజాం కలిసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఆంజనేయస్వామి ఆలయం నందు వేలంపాట



వేలం పాట నిర్వహిస్తున్న ఆలయ అధికారులు

నల్లచెరువు, జనవరి 6, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ప్రసిద్దిగాంచిన శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవ స్థానం నందు శనివారం ఆలయ ప్రాంగణంలో దుకాణాల వ్యాపారవేత్తల కొరకు బొమ్మలు, దారాలు వాటిపై ఆలయ ఈఓ రామాంజినేయులు, ఆలయ కమిటీ చైర్మెన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి, దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ నరసింహరాజుల ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించడం జరిగింది. ఈ వేలం పాటలో ఎం.ప్రభాకర్ రూ. 55వేల రూపాయలు పాట పాడి దక్కించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు



శ్రీలక్ష్మీనరసింహస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

తాడిపత్రిరూరల్, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలోని ఓబులేసుకోనలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వాతినక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ధనుర్మాసం, స్వామివారి జన్మనక్ష త్రం స్వాతినక్ష త్రాన్ని పురస్కరించుకుని ఉదయం అర్చకులు యోగానందశర్మ స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, విశ్వక్సేనారాధన, వాసుదేవపుణ్యాహవాచనము, నవకలశస్థాపన, తిరుమంజనసేవ, ప్రాకారోత్సవం, స్వామివారికి ప్రత్యేక అలంకరణ, తదితర పూజా కార్య క్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో వుంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు.

## నేడు జంబులవాండ్లపల్లిలో మారెమ్మ జాతర

ఓబుళదేవరచెరువు, జనవరి 6, ప్రభాతవార్త

మండల పరిధిలోని డబురువారిపల్లి పంచాయితీ మజరా జంబులవాండ్లపల్లిలో నేడు(ఆదివారం) గ్రామదేవత మారెమ్మ జాతర నిర్వహిస్తునట్లు ఆ గ్రామపెద్దలు తెలిపారు. గ్రామ దేవత మారెమ్మ విగ్రహ ప్రతిష్టాపన చేపట్టి 40 రోజులు కావడంతో దిష్టిబొట్టు పూజలు, శాంతి పూజలు నిర్వహించనున్నారు. కావున భక్తులు, ప్రజలు పాల్గొని మారెమ్మతల్లి ఆశీస్సులు పొందాలని గ్రామస్తులు ఆనందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, వీరభద్ర, పూజారి వెంకటరమణ, శ్రీనాథ్‌లు కోరారు.






# పంత్ రీ ఎంట్రీ, కెప్టెన్ రోహిత్.. టీ20 ప్రపంచకప్ 2024 జట్టు ఇదేనా!

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్, అమెరికా వేదికగా జూన్1 నుంచి టీ20 ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఐసిసి విడుదల చేసింది. మొత్తం అయిదు వేదికల్లో టోర్నీ జరగనుంది. 20 జట్లు పాల్గొనే ఈ టోర్నీలో మొత్తం ఐదేసి జట్లతో 4 గ్రూపులుగా విభజించారు. భారత్, పాకిస్తాన్ జట్లు గ్రూప్ ఎ లో ఉన్నాయి. ఇక ప్రపంచకప్ 2024 తొలి మ్యాచ్ జూన్ 1న అమెరికా, కెనడా మధ్య జరగనుంది. టీమిండియా జూన్ 5న ఐర్లాండ్‌తో జరిగే మ్యాచ్‌తో టోర్నీని ఆరంభించనుంది. ఇక ప్రపంచకప్ కోసం సుమారు ఆరు నెలల సమయం ఉంది. కానీ ప్రపంచకప్‌లో ఆడబోయే జట్టుపై ఇప్పటికే అంచనాలు మొదలయ్యాయి.

ఈ టోర్నీ ద్వారా అయినా పదేళ్లుగా ఐసిసి ట్రోఫీ కోసం కొనసాగుతున్న నిరీక్షణకు తెరదించాలని భారత ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. అయితే జట్టులో ఎవరెవర్ని ఎంపిక చేస్తారు అనే విషయాలపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. 2022లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్‌తో సెమీ ఫైనల్ మ్యాచ్ ఆడిన తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ ఒక్క టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ యేడాది జరిగే టీ20 ప్రపంచకప్‌లో అతడు కెప్టెన్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది. విరాట్ కోహ్లీనీ సైతం ఈ టోర్నీకి ఎంపిక చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. అదే జరిగితే అతడు వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు రానున్నాడు. ఇక యేడాది క్రితం రోడ్డు ప్రమాదానికి గురైన రిషబ్ పంత్ ఈ టోర్నీ ద్వారా టీమిండియాలో రీ ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. 2022 డిసెంబర్‌లో రోడ్డుప్రమాదానికి గురైన రిషబ్‌పంత్ అప్పటి నుంచి మైదానంలో అడుగుపెట్టలేదు. ఈ యేడాది మార్చిలో జరగనున్న ఐపిఎల్ 2024 ద్వారా అతడు గ్రౌండ్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ టోర్నీలో అతడు రాణిస్తే టీ20 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోవడం ఖాయమే. ఇదే జరిగితే ప్రస్తుతం రెండో ప్రత్యామ్నాయ వికెట్ కీపర్‌గా ఉన్న జితేశ్ శర్మకు చోటు దక్కడం కష్టమే. రిషబ్‌పంత్ ఉంటే రెండో ప్రాధాన్య వికెట్ కీపర్‌గా ఇషాన్ కిషన్ జట్టులోకి వస్తాడు. దీంతో సంజూ శాంసన్‌కు కూడా నిరాశే మిగిలే అవకాశం ఉంది. టీ20 ప్రపంచకప్ కోసం భారత జట్టు అంచనా: రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లి, శుభమన్‌గిల్, యశస్వి జైశ్వాల్, సూర్యకుమార్ యాదవ్, రిషబ్‌పంత్, ఇషాన్ కిషన్, రింకూసింగ్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, రవి బిష్ణోయ్, మహ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్‌సింగ్.

## ఐపిఎల్ 2024: వేలం తర్వాత

# పవర్‌ఫుల్‌గా సన్‌రైజర్స్ హైదరాబాద్

## తుది జట్టు అంచనా ఇదే!




**ముంబయి:** ఐపిఎల్ 2024 వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ దూకుడుగా వ్యవహరించింది. తమకు కావాల్సి న ఆటగాళ్లపై కోట్లు కుమ్మరించింది. దుబాయ్ వేదికగా గత నెలలో జరిగిన ఈ మినీ వేలంలో రూ.34 కోట్ల ప్రైజ్‌మనీతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ జట్టు బలహీనత లను అధిగమించే ప్రయత్నం చేసింది. హెడ్ కోచ్ డానియల్ వెటోరి, స్పిన్ కోచ్ ముత్తయ్య మురళీధరన్, టీమ్ ఓనర్ కావ్య మారన్‌తో కూడిన సన్‌రైజర్స్ ఆక్షన్ టీమ్ వేలంలో చాకచక్యం గా వ్యవహరించింది. అయితే మరోసారి విదేశీ ఆటగాళ్లపైనే ఆరెంజ్ ఆర్మీ కోట్ల రూపాయలను ఇన్వెస్ట్ చేసింది. వరల్డ్‌కప్ విజేత ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌ను రూ.20.50 కోట్ల రికార్డ్ ధరకు కొనుగోలు చేసింది. అతనికే సన్‌రైజర్స్ హైదరాబాద్ పగ్గాలు అప్పగించే అవకాశం ఉంది. అతి త్వరలోనే ఈ ప్రకటన రానుంది. వరల్డ్ కప్ ఫైనల్లో శతక్కొట్టిన ఆసీస్ బిగ్ మ్యాచ్ ప్లేయర్ ట్రావిస్ హెడ్‌ను రూ.6.80 కోట్లకు తీసుకున్న సన్‌రైజర్స్ మాజీ వరల్డ్ నెంబర్ వన్ టీ20 బౌలర్ వానిందు హసరంగాను కోటిన్నరకు కొనుగోలు చేసింది.

దేశవాళీ ప్లేయర్లలో జయదేవ్ ఉనాద్కత్, ఆకాశ్‌సింగ్, సుబ్రమణ్యన్‌లను తీసుకుంది. మరోసారి తెలుగు ప్లేయర్లకు మొండి చెయ్యి చూపించింది. జట్టు నిండా వరల్డ్ క్లాస్ ప్లేయర్లు ఉన్నా స్వదేశీ ఆటగాళ్లు రాణించడంపైనే సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. విదేశీ ఆటగాళ్లలో నలుగురికి మాత్రమే ఆడే అవకాశం ఉన్నా నేపథ్యంలో దేశవాళీ స్టార్లు చెలరేగితేనే సన్‌రైజర్స్‌కు తిరుగుండదు. గత మూడు సీజన్లలో సన్‌రైజర్స్ తీవ్రంగా నిరాశపరిచింది. ఈ క్రమంలోనే జట్టును పూర్తిగా ప్రక్షాళన చేసిన ఆరెంజ్ ఆర్మీ కొత్తకోచ్, సరికొత్త టీమ్‌తో సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. లెఫ్ట్‌రైట్ కాంబినేషన్‌తో ఓపెనర్లుగా మయాంక్ అగర్వాల్, ట్రావిస్ హెడ్ బరిలోకి దిగనున్నారు. డేవిడ్ వార్నర్, జానీ బెయిర్ స్టో తర్వాత ఆ స్థాయిలో సన్‌రైజర్స్ ఓపెనర్లు రాణించలేదు. మయాంక్ అగర్వాల్, అభిషేక్ శర్మలు ఒకటి రెండు ఇన్నింగ్స్‌ల్లో పర్వాలే దనిపించినా నిలకడగా రాణించలేకపోయారు. ఈ క్రమంలోనే సన్‌రైజర్స్ స్పెషలిస్ట్ టాపార్డర్ బ్యాటర్ అయిన ట్రావిస్ హెడ్‌ను తీసుకుంది.

మిడిలార్డర్‌లో రాహుల్ త్రిపాఠి, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రీచ్ క్లాసెస్ బరిలోకి దిగనున్నారు. రాహుల్ త్రిపాఠి తన స్థాయికి తగ్గ ప్రదర్శన కనబరిస్తే సన్‌రైజర్స్‌కు తిరుగుండదు. మార్క్‌రమ్, హెన్రీచ్ క్లాసెస్‌సూపర్ ఫామ్‌లో ఉన్నారు. ఎక్స్‌ట్రా ఓవర్‌సీస్ పేసర్‌ను తీసుకోవాల నుకుంటే మార్క్‌రమ్, ట్రావిస్‌హెడ్‌లో ఒకరు బెంచ్‌కు పరిమితం కావాల్సి ఉం టుంది. ఆరోస్థానంలో బిగ్ హిట్టర్ అయి న అబ్దుల్ సమద్‌లేదా ఉపేంద్రయాద వ్‌లో ఒకరు బరిలోకి దిగనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఆడనుం డగా అతనికి షెహబాజ్ అహ్మద్ నుంచి పోటీ ఉండనుంది. పేసర్లుగా ప్యాట్ కమిన్స్‌తో పాటు ఉమ్రాన్ మాలిక్, టీ నటరాజన్, భువనేశ్వర్‌కుమార్‌బరిలోకి దిగనున్నారు. మార్కో జాన్సెన్‌ను తుది జట్టులోకి తీసుకుంటే నటరాజన్, ఉమ్రాన్ మాలిక్‌లో ఒకరు బెంచ్‌కే పరిమితం అవుతారు.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు**

మయాంక్ అగర్వాల్, ట్రావిస్ హెడ్, రాహుల్ త్రిపాఠి, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రీచ్ క్లాసెస్, అబ్దుల్ సమద్, ఉపేంద్ర యాదవ్, ప్యాట్ కమిన్స్, వాషింగ్టన్ సుందర్, షెహ్‌బాజ్ అహ్మద్, ఉమ్రాన్ మాలిక్, టీ నటరాజన్, భువనేశ్వర్‌కుమార్‌కుమార్.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ పూర్తి జట్టు**

అబ్దుల్ సమద్, ఎయిడెన్ మార్క్‌రమ్, రాహుల్ త్రిపాఠి, గ్లేన్ ఫిలిప్స్, హెన్రీచ్ క్లాసెస్, మయాంక్ అగర్వాల్, అన్‌మోల్ ప్రీతీసింగ్ ఉపేంద్ర సింగ్ యాదవ్, నితీస్‌కుమార్ రెడ్డి, షెహ్‌బాజ్ అహ్మద్, అభిషేక్ శర్మ, మార్కో జాన్సెన్, వాషింగ్టన్ సుందర్, సన్వీర్ సింగ్, భువనేశ్వర్ కుమార్, టీ నటరాజన్, మయాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, ఫజలక్ ఫరూఖీ, ట్రావిస్ హెడ్, వానిందు హసరంగా, ప్యాట్ కమిన్స్, జయదేవ్ ఉనాద్కత్, ఆకాశ్‌సింగ్, జాథవెద్ సుబ్రమణ్యన్ లు ఉన్నారు.

# చివరి టెస్టులో డేవిడ్ వార్నర్ భావోద్వేగం

## ఘనంగా వీడ్కోలు పలికిన ఫ్యాన్స్

**సిడ్నీ:** ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ డేవిడ్ వార్నర్ టెస్టు కెరీర్ ఇవాళ్టితో ముగిసింది. సిడ్నీ వేదికగా పాకిస్తాన్‌తో మూడో టెస్టులో విజయంతో డేవిడ్ వార్నర్ తన అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. తన చివరి ఇన్నింగ్స్‌లో వార్నర్ హాఫ్ సెంచరీతో మెరిసాడు. 57 పరుగులు చేసిన అనంతరం నిష్క్రమించాడు. అయితే అప్పటికే ఆస్ట్రేలియా విజయం ఖరారైపోయింది. ఈ మ్యాచ్ విజయంతో ఆస్ట్రేలియా జట్టు పాకిస్తాన్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను 3,0తో క్లీన్ స్వీప్ చేసింది. అంతకుముందు టెస్టు కెరీర్‌లో చివరిసారి బ్యాటింగ్‌కు వెళ్లిన సందర్భంగా ఫ్యాన్స్ నుంచి స్టాండింగ్ ఒవేషన్ లభించింది. పాకిస్థాన్ ప్లేయర్లు సైతం గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. ఈ మ్యాచ్‌లో 130 పరుగుల లక్ష్యంతో ఆస్ట్రేలియా బరిలోకి దిగగా డేవిడ్ వార్నర్ 57 పరుగులు చేశాడు. విజయానికి మరో 11 పరుగుల దూరంలో ఉండగా సాజిద్ బౌలింగ్‌లో వార్నర్ ఎల్బీ డబ్ల్యుగా ఔట్ అయ్యాడు. టెస్టు జెర్సీ ధరించి చివరిసారిగా డగౌట్ వైపు వెళుతున్న ఈ లెఫ్ట్ హ్యాండర్‌కు స్టేడియంలోని ఫ్యాన్స్ స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హెల్మెట్‌ను ముద్దాడుతూ డగౌట్ వైపు వెళ్లాడు వార్నర్. ఈ క్రమంలో ఓ యంగ్ ఫ్యాన్‌కు హెల్మెట్, గ్లౌజ్‌లు బహుమతిగా ఇచ్చాడు. మ్యాచ్ తర్వాత డేవిడ్ వార్నర్ భావోద్వేగానికి గురయ్యాడు. కుటుంబంతో కలిసి మైదానంలో గడిపాడు. మ్యాచ్ తర్వాత మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యాడు. పాకిస్థాన్ ఆటగాళ్లు సంతకం చేసిన జెర్సీని పాక్ జట్టు కెప్టెన్ షాన్ మసూద్ డేవిడ్ వార్నర్‌కు బహుమతిగా ఇచ్చాడు. వార్నర్ వీడ్కోలు సందర్భంగా సిడ్నీ స్టేడియంలో ఓ అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. స్టాండ్స్‌లో ఉన్న ఫ్యాన్స్‌ను మైదానంలోకి అనుమతి ఇచ్చారు. పాకిస్తాన్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను ఆస్ట్రేలియా 3,0తో సొంతం చేసుకుంది.

మూడో మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్ 313 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా 299 రన్స్ చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన పాక్ 115 పరుగులకు కుప్పకూలింది. దీంతో ఆస్ట్రేలియా ముందు 130 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా డేవిడ్ వార్నర్, మార్నస్ లబుషేన్‌తో రాణించడంతో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది. ఇక టెస్టులు, వన్డేలకు వీడ్కోలు పలికిన డేవిడ్ వార్నర్ ఇకపై టీ20 మ్యాచ్‌లు ఆడనున్నాడు. ప్రపంచవ్యాప్తంగా ఇతర లీగుల్లో ఆడతానని ఇదివరకే ప్రకటించాడు.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.